

2వ పేజీలో...

సకల సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు

విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే ధ్యేయం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

చందుర్తి/ప్రభాతవార్త

సకల సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే

కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 05, జులై 2026 16 పేజీలు

సింగరేణికి 15 ఏళ్ల కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

గోదావరిఖని ,ప్రభాతవార్త:

దక్షిణ భారతదేశ ఇంధన భద్రతలో సింగరేణి కాలరీస్ కంపెనీ కీలక పాత్ర పోషించాలని, రాబోయే 10 నుంచి 15 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో శనివారం నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో ఆయన సంస్థ భవిష్యత్ వ్యూహాలు, ఉత్పత్తి, విస్తరణ, కొత్త గనుల అభివృద్ధిపై సమగ్రంగా చర్చించారు.దేశంలో విద్యుత్ అవసరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తిని మరింత పెంచేందుకు సింగరేణి చురుకుగా వ్యవహరించాలని మంత్రి అన్నారు. కేంద్ర బొగ్గు శాఖ నిర్వహించే బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొని కొత్త గనులను సాధించుకోవాలని సూచించారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూ సామర్థ్యాన్ని పెంచే చర్యలు తీసుకోవాలని, వాణిజ్య ప్రయోజనాలకే పరిమితం కాకుండా దేశ



2 లో..

ఇంధన భద్రతను దృష్టిలో పెట్టుకుని వ్యూహాలు రూపొందించాలని పేర్కొన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలు పోటీ మార్కెట్‌లో నిలదొక్కుకోవాలంటే నాణ్యత, పనితీరు, పారదర్శకత అత్యంత అవసరమని మంత్రి స్పష్టం చేశారు. సంస్థ వాస్తవ పరిస్థితులను ఉద్యోగులు, కార్మికులకు పారదర్శకంగా తెలియ జేయాలని, సంస్కరణలు, భవిష్యత్ సవాళ్లపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి కార్యాచరణ రూపొందించాలని సూచించారు. సంస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.కోల్ గ్యాసిఫికేషన్‌పై దృష్టిదేశంలో కోల్ గ్యాసిఫికేషన్‌కు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్న



కొత్త బొగ్గు బ్లాక్ల సాధనపై దృష్టికోల్ గ్యాసిఫికేషన్‌లోనూ అడుగులు వేయాలి

సంస్థ అభివృద్ధికి కేంద్రం సంపూర్ణ సహకారం

సింగరేణి భవన్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమీక్ష

హిందువుల ఓట్ల తొలగింపునకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

భీమారం/మేడిపల్లి/కథలాపూర్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను దుర్వినియోగం చేస్తూ హిందువుల ఓట్లను తొలగించే కుట్రకు పాల్పడుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. మేడిపల్లి, భీమారం, కథలాపూర్ మండలాల్లో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఎస్ఐఆర్ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు తగిన సహకారం అందించడం లేదని, దీంతో క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి అధికారులు వెళ్లడం లేదని విమర్శించారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తమ ఓటు హక్కును



2 లో..

పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మజ్లిస్‌తో కుమ్మక్కై హిందువుల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. గ్రామీణాభివృద్ధికి నాణ్యమైన రహదారులే పునాది అని పేర్కొన్న బండి సంజయ్, ఎంపీగా ఎన్నికైనప్పటి నుంచి రహదారుల నిర్మాణానికే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చానన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సహకారంతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి భారీ స్థాయిలో కేంద్ర నిధులు తీసుకొచ్చామని తెలిపారు. గత ఏడు సంవత్సరాల్లో రూ.22 వేల కోట్లకు పైగా కేంద్ర నిధులు సమకూర్చగా, అందులో రూ.10 వేల కోట్లకు పైగా రహదారుల అభివృద్ధికే వినియోగించినట్లు తెలిపారు.



2 లో..

ఆరు నెలల్లో రాష్ట్రంలో గణనీయమైన మార్పు తీసుకురావాలి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

వ్యవసాయం, తాగునీరు, ఆరోగ్యం, విద్యపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఆరు నెలల్లో రాష్ట్రంలో గణనీయమైన మార్పు తీసుకురావాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వ్యవసాయం, తాగునీరు, ఆరోగ్యం, సాగునీరు, విద్య, వాతావరణ పరిస్థితులపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ ఐడీఓసీ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.

సింగరేణికి 15 ఏళ్ల కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

మొదటి పేజీ తరువాయి..

మంత్రి, దక్షిణ భారతదేశంలో ప్రభుత్వ రంగంలో ఉన్న ఏకైక బొగ్గు సంస్థగా సింగరేణి ఈ రంగంలో అడుగులు వేయాలని సూచించారు. ప్రారంభ దశలో చిన్న స్థాయిలోనైనా ప్రాజెక్టును ప్రారంభించి, ముఖ్యంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఎరువుల పరిశ్రమలు తదితర అవసరాలను దృష్టిలో ఉంచుకుని అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు చర్యలుఎల్‌నినో ప్రభావంతో దేశంలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశమున్నందున కోల్ ఇండియా తరహాలోనే సింగరేణి కూడా బొగ్గు ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలను ముందుగానే బలోపేతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఉత్పత్తి పెరుగుదలకు అనుగుణంగా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేసి, రవాణా కాంట్రాక్టులను వేగంగా ఖరారు చేయాలని సూచించారు. ఉద్యోగులే సంస్థ బలంసింగరేణి అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. సంస్థ భవిష్యత్ ప్రణాళికల్లో ఉద్యోగులను భాగస్వాములుగా చేసుకుని వారి విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సంస్థ విజయాన్ని తన విజయంగా భావించేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని అన్నారు.సమావేశంలో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి సంస్థ ప్రస్తుత పరిస్థితులు, కొత్త ప్రాజెక్టుల్లో ఎదురవుతున్న సవాళ్లను వివరించారు. సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజ్ హోదా లేకపోవడం వల్ల అటవీ భూసేకరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, దీనిపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకునేలా చర్యలు చేపడతామని కిషన్‌రెడ్డి హామీ ఇచ్చారు. అలాగే ఒడిశాలోని నైనీ బొగ్గు గని నుంచి బొగ్గు రవాణాలో ఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి పరిష్కరిస్తామని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, సంయుక్త కార్యదర్శి సంజీవ్ కుమార్ కస్సి, పంకజ్ జైన్, సలహాదారు వీరారెడ్డి, సింగరేణి డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, ఎం. తిరుమలరావు, ఈడీ బి. వెంకన్న, జీఎం టి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఆరు నెలల్లో రాష్ట్రంలో గణనీయమైన మార్పు తీసుకురావాలి

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ ప్రతి జిల్లా రాష్ట్ర, జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా తనదైన అజెండాతో ముందుకు సాగాలని, సమష్టి కృషితో వచ్చే 6 నెలల్లో రాష్ట్రంలో గణనీయమైన మార్పు తీసుకురావాలని అన్నారు. సుమారు 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా అందుతున్న నేపథ్యంలో ప్రతి రైతుకు తెలుగు భాషలో వ్యవసాయ సూచనలు, వర్షపాతం వివరాలు, వాతావరణ హెచ్చరికలు ఎస్ఎంఎస్‌ల ద్వారా నిరంతరం పంపించాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన యూరియా సకాలంలో అందించి దుర్వినియోగాన్ని అరికట్టాలన్నారు. వరి సాగు విస్తీర్ణాన్ని ప్రణాళికాబద్ధంగా తగ్గిస్తూ ప్రత్యామ్నాయ పంటలు, కూరగాయల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల నివారణకు డ్రైడే, యాంటీ లార్వా కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండకూడదని, వీబీజీఆరఏఎంజీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కల్పన, రెవెన్యూ డివిజనల్ అధికారులు గంగయ్య, సురేష్, ఇన్‌ట్రా ఈఈ శ్రీనివాస్, నీటిపారుదల శాఖ ఈఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

హిందువుల ఓట్ల తొలగింపునకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర

మొదటి పేజీ తరువాయి..



వేములవాడ నియోజకవర్గంలో మల్యాల-కాచారం, సిరికొండ-వేములవాడ, మేడిపల్లి-గోవిందారం తదితర రహదారుల నిర్మాణ పనులు కోట్ల రూపాయల వ్యయంతో కొనసాగుతున్నాయని తెలిపారు. కరీంనగర్ -వరంగల్ జాతీయ రహదారి పనులు దాదాపు పూర్తయ్యాయని, దసరా నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నామని వెల్లడించారు. ఎల్కతుర్తి-సిద్దిపేట జాతీయ రహదారి పనులు వేగంగా సాగుతున్నాయని, కరీంనగర్-జగిత్యాల రహదారి విస్తరణకు రూ.2,003 కోట్లకు పైగా నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు.గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పులపాలు చేశాయని, అవినీతి, అక్రమాలు, దోపిడీతో తెలంగాణ ఆర్థిక పరిస్థితిని దెబ్బతీశాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రస్తుతం గ్రామాల అభివృద్ధి ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులపైనే ఆధారపడి ఉందన్నారు. 14వ, 15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామాల అభివృద్ధికి వినియోగించాల్సిన చోట విద్యుత్ బిల్లులు, ఉద్యోగుల వేతనాల చెల్లింపులకు ఉపయోగిస్తున్నారని ఆరోపించారు.ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసిన బండి సంజయ్, కష్టపడి పనిచేసే వారికే ప్రజల్లో గౌరవం ఉంటుందని అన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడితేనే కేంద్ర నిధులు సమర్థవంతంగా వినియోగమై రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. అంతకుముందు మేడిపల్లి, భీమారం మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. కాచారంలో రూ.18 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించడంతో పాటు రూ.10 లక్షల సీసీ రోడ్డు పనులకు, దమ్మన్నపేటలో రూ.8.50 లక్షల సీసీ రోడ్డు పనులకు, మన్నెగూడెంలో రూ.10 లక్షల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. దేశాయిపేటలో ఎంపీ లాడ్స్ నిధులతో రూ.9 లక్షల వ్యయంతో నిర్మించిన బస్టాండ్‌ను ప్రారంభించడంతో పాటు రూ.36 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును కూడా ప్రజలకు అంకితం చేశారు. కథలాపూర్ మండలంలో మధ్యాహ్నం 3 గంటలకు బొమ్మెన గ్రామంలో పిడుగు ఆనంద్ రెడ్డి బిజెపి నాయకులు పరామర్శించి, గంభీర్‌పూర్ గ్రామంలో డ్రైన్ నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. తండ్రియాల టీ జంక్షన్ వద్ద కార్యకర్తలతో మాట్లాడి, పోసానిపేట గ్రామంలో బీసీ కాలనీలో సిసి రోడ్, దుంపేట గ్రామంలో సిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో భీమారం మండల బీజేపీ అధ్యక్షులు నాగం శివకుమార్, జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, రాష్ట్ర అధికార ప్రతినిధి వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చెన్నమనేని సత్యారావ్, కరీంనగర్ పార్లమెంట్ కన్వినర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, కో కన్వినర్ క్యాతం ధశరత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కరండ్ల మధుకర్, సర్పంచులు ఎనుగుల లచ్చయ్య, దుంపల నివేదిత మనోజ్ రెడ్డి, కోటగిరి గంగరాజు లింగం, కిసాన్ మోర్చా జిల్లా అధ్య క్షులు అన్నాడి జలపతిరెడ్డి, మండల అధ్యక్షులు మల్యాల మారుతి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరరావు బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, నాయకులు నరెడ్ల రవి, బద్రి సత్యం, కాసోజీ ప్రతాప్, ముంజ శ్రీనివాస్, కాటిపెల్లి జగన్ రెడ్డి, జంగ మధు, సాయిరెడ్డి, గంగారెడ్డి, వంశీ, సత్తయ్య, పవన్, రాము, రమేష్, పాల్గొన్నారు

సకల సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు

మొదటి పేజీ తరువాయి..

ఆది శ్రీనివాస్ అన్నారు.చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో టీజీఈడబ్ల్యూ ఐడీసీ ఆధ్వర్యంలో రూ.200 కోట్ల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ (వైఐఆర్ఎస్) నిర్మాణానికి శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వేములవాడ నియోజకవర్గానికి ఒక మణిహారంగా నిలుస్తుందన్నారు. త్వరలోనే చందుర్తి మోత్కూరావు పేట రోడ్డుకు భూమి పూజ చేసుకుంటామన్నారు. రాష్ట్ర విద్యా విధానంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమూల మార్పులు చేస్తున్నారన్నారు. పేద పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచారని గుర్తు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందజేస్తున్నామన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లో 2600 మంది విద్యార్థులు చదువుతారని, భవన నిర్మాణాన్ని 18 నెలల్లో పూర్తి చేస్తారని చెప్పారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి భూమి ఇచ్చిన వారి సహకారం మరువలేనిదని కొనియాడారు. ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. రుద్రంగిలో 10 ఎకరాల్లో రూ.46 కోట్లతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణానికి టెండర్లు పూర్తి అయ్యాయన్నారు. ఆరు కోర్సులు.. 200 పైగా విద్యార్థులు శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించే అవకాశం ఉందని తెలిపారు.హైదారాబాద్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ తరహాలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ లను ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లలో వసతులు, విద్యా బోధనపై తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారని వివరించారు. త్వరలో వేములవాడ నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. జిల్లా గత యాసంగి సీజన్ కంటే ఈ ఏడాది దాదాపు లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ ఎక్కువ చేశామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు.రాజన్న ఆలయాన్ని రూ.150 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు.అలాగే మర్రిపల్లి లో 40 ఎకరాల్లో అత్యాధునిక గోశాల నిర్మాణం చేయనున్నామని పేర్కొన్నారు. మధ్య మానేరు ముంపు గ్రామాల వాసుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడానని గుర్తు చేశారు. రూ. 1000 కోట్ల నిధులతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. ఈ ప్రాంతంలో చేయిస్తున్న అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని, జిల్లా పురోగతిలో భాగస్వామ్యులు కావాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వేములవాడ నియోజకవర్గంలో అన్ని వసతులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర దేశాలు, ప్రాంతాల్లో అధ్యయనం చేయించారని పేర్కొన్నారు. మూడపల్లిలో అనువుగా ఉన్న స్థలాన్ని స్కూల్ కోసం కేటాయించామని వెల్లడించారు. వేములవాడకు దగ్గరలో ప్రధాన రహదారి పక్కనే ఉండడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సౌకర్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ కు ప్రత్యేక వసతి గదులు, డైనింగ్ హాల్, ల్యాబ్ లు, అత్యాధునిక వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు. అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించే కామన్ మెనూ ప్రకారం ప్రకటించారని, ప్రతివారం చికెన్, మటన్, ఇతర ఆహార పదార్థాలను పక్కాగా అందిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులు తనిఖీ చేసి . భోజనం, వసతులు పరిశీలించి.. వారితో కలిసి భోజనం చేసి నివేదిక ఇస్తున్నారని వెల్లడించారు. జిల్లాలో 61 ప్రీ ప్రైమరీ స్కూల్స్ ప్రారంభం అయ్యాయని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ వసతులు సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మంచి ఉద్యోగాలు, తాము ఎంచుకున్న రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.టీజీఈడబ్ల్యూ ఐడీసీ ఎండీ గణపతి రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను మంజూరు చేయగా, 60 చోట్ల పనులు మొదలు అయ్యాయని తెలిపారు. జిల్లాలో దాదాపు 18 నెలల్లో పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సర్పంచ్ చిలుక మల్లేశ్వరి అంజిబాబు, వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరాల శేఖర్, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుందరెడ్డి, టీజీఈడబ్ల్యూ ఐడీసీ ఎస్ఈ రవీందర్, ఈఈ అశోక్ కుమార్, వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, తహసిల్దార్ భూపతి, ఎంపీడీవో రాధ, ఏఈ శ్రీకాంత్, రుద్రంగి ఏఎం చైర్మన్ చెలుకల తిరుపతి,మాజీ జెడ్పీటీసి సభ్యులు నాగం కుమార్, పొద్దుపొడుపు లింగారెడ్డి, వేములవాడ, కథలాపూర్ మేడిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌లు పాల్గొన్నారు.

పెద్దపల్లిజోన్‌లో పోలీస్ స్టేషన్ల పరిధిలో మార్పులు

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

పరిపాలన సౌలభ్యం కొరకు గెజిట్ ఉత్తర్వులు జారీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

పెద్దపల్లి జోన్‌లో పోలీస్ స్టేషన్ల పరిధిలో మార్పులు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం అధికారిక గెజిట్ ఉత్తర్వులు జారీ చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిపాలనలో సౌలభ్యం కల్పించడం, ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. గోదావరిఖని టూ టౌన్ పరిధిలోని జనగామ, సమ్మక్క సారలమ్మ గద్దెలు, గోదావరి వంతెన, గంగానగర్ ప్రాంతాలను వన్ టౌన్



పోలీస్ స్టేషన్ పరిధిలోకి మార్చామన్నారు. పెద్దపల్లి సర్కిల్ పరిధిలో ఉన్న బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ ను రామగుండం సర్కిల్ పరిధిలోకి మార్చి, గోదావరిఖని ఉపవిభాగం పరిధిలో చేర్చినట్లు వివరించారు. అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగాపూర్, కుందన్ పల్లి గ్రామాలను రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలోకి చేర్చామన్నారు. ఈ మార్పుల ద్వారా ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణను మరింత పటిష్ఠంగా అమలు చేయడం సాధ్యమవుతుందని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

మహిళల భద్రతకు అండగా రామగుండం షీ టీమ్స్

పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

మహిళల భద్రతకు అండగా రామగుండం షీ టీమ్స్ ఎల్లప్పుడూ ఉంటాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా భయపడకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని కోరారు. కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి జోన్ లో 1, మంచిర్యాల జోన్ లో 2 షీ టీమ్స్ పనిచేస్తున్నాయన్నారు. వేధింపులకు గురైతే షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, పెద్దపల్లి జోన్ 8712659386, మంచిర్యాల జోన్ 8712659385 లేదా డయల్ 100 కు కాల్ చేయవచ్చన్నారు. సురక్షిత ప్రయాణం కోసం టీ సేఫ్ యాప్ ను వినియోగించుకోవాలని సూచించారు. జూన్ 2026 నెలలో షీ టీమ్స్ కు మొత్తం 70 ఫిర్యాదులు అందాయని, ఇందులో 20 నేరుగా, 07 వాట్సాప్ ద్వారా రాగా, 43 మందిని ప్రత్యక్షంగా పట్టుకున్నారని తెలిపారు. వీటిపై 06 ఎఫఐఆర్ లు, 23 పెట్టీ కేసులు నమోదు చేసి, 28 మందికి కౌన్సెలింగ్ ఇచ్చి, 12 మందిని హెచ్చరించి విడిచిపెట్టామన్నారు. జూన్ లో 62 అవగాహన కార్యక్రమాలు, 292 హాట్ స్పాట్ తనిఖీలు చేశామని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని కమిషనర్ స్పష్టం చేశారు.

రెండేళ్లుగా కనిపించకుండా ఉన్న తల్లి కుమారుడి ఆచూకీ కనుగొన్న రామగుండం పోలీసులు

సాంకేతిక పరిజ్ఞానంతో నెల్లూరులో ఉన్నట్లు గుర్తింపు

కుటుంబ సభ్యులకు అప్పగించిన ఏసీపీ ఎం రమేష్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రామగుండం పోలీస్ స్టేషన్ పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఓ మిస్సింగ్ కేసును విజయవంతంగా ఛేదించారు. రెండేళ్లుగా కనిపించకుండా ఉన్న తల్లి, కుమారుడిని గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. భరత్‌నగర్‌కు చెందిన చెట్టి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన భార్య చెట్టి సంధ్య, 12 ఏళ్ల కుమారుడు 2024 మార్చి 8న ఇంటి నుంచి వెళ్లిపోయి కనిపించకపోవడంతో రామగుండం పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కేసు నమోదు అనంతరం హెడ్ కానిస్టేబుల్ బానయ్య, పోలీస్ కానిస్టేబుల్ అశోక్ కేసును ప్రత్యేకంగా పరిశీలిస్తూ బంధువులు, స్నేహితులు, పరిచయస్తులను విచారించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఫోన్ కాల్ వివరాలు, ఇతర ఆధారాలను విశ్లేషించారు. ఈ క్రమంలో వారు నెల్లూరులో ఉన్నట్లు గుర్తించి



అక్కడి నుంచి వారిని సురక్షితంగా తీసుకువచ్చారు. శనివారం గోదావరిఖనిలో ఏసీపీ ఎం రమేష్, రామగుండం సీఐ కృష్ణ, ఎసఐ సంధ్యారాణి సమక్షంలో తల్లి, కుమారుడిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా మిస్సింగ్ కేసును చాకచక్యంగా ఛేదించి తల్లి, కుమారుడి ఆచూకీ కనుగొన్న హెడ్ కానిస్టేబుల్ బానయ్య, పోలీస్ కానిస్టేబుల్ అశోక్‌లను ఏసీపీ ఎం రమేష్ అభినందించి వారి విధి నిర్వహణలో చూపిన చొరవను ప్రశంసించారు.

రెండు బైకులు ఢి..! ఒకరి పరిస్థితి విషమం

ఇద్దరికీ స్వల్ప గాయాలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోనీ బ్రహ్మంగారి ఆలయ సమీ పంలో ప్రధాన రహదారి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో శనివారం ముగ్గురికి గా యాలు అయ్యాయి. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఆసుపత్రికి తరలించారు. గ్రామ స్తులు తెలిపిన వివరాల ప్రకారం.. సుద్దాల



గ్రామానికి చెందిన కొడుముంజ అంజయ్య, తన బైక్ పై సుద్దాలలోని తన ఇంటి వద్దకు వస్తున్న తరుణంలో,అదే గ్రామానికి చెందిన బొడ్డు గౌతం, దండు బిట్టు ఇద్దరు ద్విచక్ర వాహనంపై అతివేగంగా వచ్చి ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో అంజయ్యకు తీవ్ర గాయాలు కాగా, యువకులకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కొడుముంజ అంజయ్య పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ చల్మెడ ఆస్పత్రికి తరలించారు, ఇద్దరు యువకులను సిరిసిల్ల ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

అంగన్వాడి సెంటర్లో బాలామృతం పంపిణీ చేసిన సర్పంచ్

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలోని మందోట ఏరియాలో గల అంగన్వాడి సెంటర్లో బాలామృతం, కోడిగుడ్లు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ పాఠకుల అనూష,వార్డు సభ్యులు మేర శ్రీనివాస్ తోపాటు అంగన్వాడి టీచర్ బుదారపు ఉమారాణి,పిల్లలు,గర్భిణి స్త్రీలు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మృతి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



నగర శివారులోని రజ్వీ చమన్ వద్ద గత నెల 21న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. రూరల్ పోలీసుల కథనం మేరకు గత నెల 21న మునావర్ హుస్సేన్ (59) మక్బూల్ హుస్సేన్ (60) రోడ్డు దాటుతుండగా అతివేగంగా ఇచ్చిన ద్విచక్ర వాహనం ఢీ కొట్టింది ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా మగ్బూల్ హుస్సేన్ ను హైదరాబాద్ కు తరలించారు. నగరంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో పది రోజులుగా చికిత్స పొందిన మునావర్ హుస్సేన్ శనివారం తరువాత చెందాడు. ప్రమాదం జరిగినప్పుడు కబీర్ హుస్సేన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం కు తరలించారు. ప్రమాదానికి కారణమైన ద్విచక్ర వాహనదారుడు కరీం పాష ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

నేరాలు-దారుణాలు

నీటి సంపులో పడి చిన్నారి మృతి

చందుర్తి / ప్రభాతవార్త



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో తిప్పని జలంధర్ శిరీష దంపతుల కుమార్తె విశ్వేక (17) నెలల చిన్నారి శనివారం సాయం త్రం నీటి సంపులో పడి మృతి చెందింది. గ్రామస్తుల కథనం ప్రకారం చిన్నారి తల్లిదం డ్రులు వ్యవసాయ పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చారు. తల్లి శిరీష చిన్నారికి పాలు పట్టి ఇంట్లో పనులు చేసుకుంటుంది. చిన్నారి ఆడుకుంటూ వెళ్లి ఇంటి ముందు గల సంపులో పడిపోయింది. చిన్నారి నీటి సంపులో పడిన విషయం తెలుసుకున్న తల్లి బోరున రోదించడంతో ఉప సర్పంచ్ వేణు నీటి సంపులోకి దిగి చిన్నారిని పైకి తీసేవరకు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి చిన్నారి మృతి దేహాన్ని పోస్టుమార్టం తరలించారు.

రైలు డీకొని రైల్వే కీమెన్ మృతి

అంతర్గాం, ప్రభాత వార్త :



రామగుండం పట్టణం లోని రైల్వే స్టేషన్ సమీపాన యార్డ్ వద్ద గూడ్స్ రైలు డీకొని అక్కడే కీమెన్ గా విధులు నిర్వహిస్తున్న సాగర్ జగబందు 38 అనే రైల్వే ఉద్యోగి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. రామగుండం ఎస్. ఐ. సంధ్యా రాణి, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు జగబందు రోజు వారి విధుల్లో భాగంగా రైల్వే యార్డ్ వద్ద కీమెన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అదే సమయం లో యార్డ్ నుండి బద్రిపల్లి గ్రామం వైపు గూడ్స్ రైలు న్షటింగ్ చేస్తుంది.వెనుకాల నుండి రైలు వస్తున్నదని మృతుడు గమనించక రైల్వే ట్రాక్ మధ్యలో కీమెన్ పనులు చేస్తున్నాడు. దీంతో వెనుకాల నుండి రైలు జగబందు ను డీకోట్టగా అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా రైలు న్షటింగ్ చేస్తున్న క్రమంలో రైలు వెనుకాల మూవ్ మెంట్ చెప్పడానికి ఎవరూ లేకపోవడంతోనే ప్రమాదం చోటు చేసుకున్నదని సంఘటన స్థలం వద్ద మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న రామగుండం ఎస్. ఐ. సంధ్యా రాణి సంఘటన స్థలాన్ని సందర్శించి శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గోదావరిఖని లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్. ఐ. తెలిపారు. మృతునికి భార్య శకుంతల, ఇద్దరు కుమారులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పట్టణ పరిధిలోని 7వ వార్డు యాదవ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం వార్డు కౌన్సిలర్ వర ప్రదీప్ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాశన చేయించి, విద్యాభ్యాసాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పీకే అరుణ, బండ రేఖ, గెల్లు చిరంజీవి, దాసరి విజయ్‌తో పాటు 7వ వార్డు మహిళలు పాల్గొన్నారు. చిన్నారులు విద్యలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పలువురు ఆకాంక్షించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: నగరంలోని



అంబేద్కర్ స్టేడియం ఎదురుగా గల రెడ్డి లిక్కర్ మార్ట్ ఆవరణలో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం అయింది. ముందుగా ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో పడిఉండడాన్ని గమనించిన గణేష్ అనే వ్యక్తి పోలీసులకు డయల్100 ద్వారా సమాచారం అందించాడు.సమాచారం అందుకున్న బ్లూ కోల్ట్ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ఆ వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికు తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు పరీక్షించి, అప్పటికే ఆ వ్యక్తి మరణించినట్లు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. మృతుడు సుమారు 50 సంవత్సరాల వయసు కలిగి ఉంటాడని జీన్స్ ప్యాంటు నల్ల చొక్కా ధరించి ఉన్నాడని సంబంధికులు ఎవరైనా ఉంటే వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఇన్స్పెక్టర్ రామచంద్రరావు తెలిపారు.

తొలి అమరుడు దొడ్డి కొమరయ్య ఆశయాలను కొనసాగిద్దాం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిద్దామని సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు తెలిపారు. కోరుట్ల డివిజన్ కేంద్రంలోని సిపిఐ కార్యాలయం సి. ప్రభాకర్ భవన్ లో భూస్వామ్య దోపిడీ అంచివేతకు వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం అన త్యాగం చేసిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 80 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా



నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వ్యక్తి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనిక మన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు ఆయన స్ఫూర్తితో తెలంగాణ సాయుధ పోరాటం కొనసాగిందని 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ చేయబడ్డదని 4,500 మంది రెండు వేల గ్రామాలు విముక్తి పొందాయని వివరించారు. కొమురయ్య తెగువ పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని ఆయన ఆశయాలు కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయం కమిటీ అధ్యక్షులు రాస భూమయ్య, బీడీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు చింత భూమేశ్వర్, విద్యార్థి యువజన సంఘాల నేతలు అందే వంశీకృష్ణ, ఎండి సమీర్, ఎండి. గని, అన్నం రాదా తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలను పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, మండలం నాగులపేట గ్రామం లో జడ్.పి.హెచ్ పాఠశాలలో విద్యార్థులకు జోమెట్రీ బాక్స్ లు పంపిణి, రేనే ఆస్పత్రి చే మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి , మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, ధర్మారం సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి పాల్గొని రక్తదానం చేసి సామాజిక సేవా స్ఫూర్తిని చాటిచెప్పారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ జనీల్ ,మంతెన గంగ నర్సయ్య, జక్కుల రాజం, సంగ గంగాదర్, బోధకం ప్రతాప్, మాజీ అధ్యక్షులు కొంతం రాజం, జిల్లా బీసీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, సర్పంచ్ లు రామకృష్ణ రహీమ్, గంగాధర్, నరేష్,అశోక్ వెంకటేష్, రాకేష్ రెడ్డి, నవీన్, గ్రామ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు స్కూటీల పంపిణీ...

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 5 లక్షల 44 వేల 500 విలువ గల 6 చెక్కులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి చంద్రశేఖర్ రావు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పోరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం అనంతరం దివ్యాంగులైన గోరువంతులు నారాయణ, అజీజ్ లకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ద్వారా మంజూరైన స్కూటీలను పంపిణీ చేశారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచేది పాత్రికేయులేనని పాత్రికేయులైన గోరువంతులు నారాయణకు దివ్యాంగుల జిల్లా అధ్యక్షులైన అజీజ్ లకు స్కూటీ లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎప్పుడు ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందని అందులో భాగంగానే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 5 లక్షల 44 వేల 500 విలువగల 6 చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఇప్పటివరకు సుమారు రూ. 7 కోట్ల 50 లక్షల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. అనారోగ్య సమస్యతో ఆస్పత్రిలో చేరి వైద్య ఖర్చు నిమిత్తం ఖర్చైన డబ్బులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం జరుగుతుందని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు, స్కూటీ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సంజయ్ కుమార్ కు ఘన సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణానికి వచ్చిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను ఆహ్వానించి సన్మానించారు. కార్యకర్తల కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని, కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని మరోసారి హామీ ఇచ్చారు. తదువరి పార్టీ, కేంద్ర ప్రభుత్వ పథకాలు సమన్వయం చేసుకుంటూ ప్రజల్లోకి ముందుకు తీసుకు వెళ్లాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్, బీజేపీ నాయకులు జక్కుల ప్రవీణ్ కుమార్, రుద్ర విగ్నేష్, పోతుగంటి శ్రీనివాస్, సాడిగ మహేష్, గుండేటి సంజీవ్, కలాల సాయిచంద్, దమ్మ సంతోష్, దేశ్ముఖ జీవన్, వాసాల నవీన్, గుండేటి సాయికుమార్, వెగ్యారపు అభిషేక్, మిట్టపల్లి రవి, జిల్లా ఉదయ్, కంఠం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు..

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ ఆదర్శ నగర్ లో గల అష్టలక్ష్మి దేవాలయంలో, ర్యూన్సీ రోడ్లో గల త్రిశక్తి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరుట్ల పట్టణంలోని జువ్వాడి కృష్ణారావు స్వగృహం భవన్లో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ షాహిద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు కలిసి తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. రేగుంట అనాధాశ్రమంలో అనాధలకు పండ్లు బియ్యాన్ని పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు నేమూరి భూమయ్య ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు అన్న ప్యాకెట్లు పంపిణీ చేశారు. 10 వ వార్డ్ కౌన్సిలర్ దాసరి సునీత రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తిరుమల గంగాధర్ మాట్లాడుతూ జువ్వాడి నర్సింగరావు ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మునుముందు మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ షాహిద్, పలువురు కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

బీజేపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన బండి

భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ కార్యకర్త కట్కం శంకర్ ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం పరామర్శించారు. మేడిపల్లి, భీమారం మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకున్న అనంతరం మంత్రి మన్నెగూడెం గ్రామానికి కట్కం శంకర్ నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన భార్యతో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కట్కం శంకర్ రాజకీయ జీవితంలో విశేషమైన గుర్తింపు పొందిన వ్యక్తి యని, నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీ ఆవిర్భావం నుంచే ఆయనకు వీరాభిమాని. గ్రామంలో "శంకర్" కంటే "ఎన్టీఆర్" పేరుతోనే ఎక్కువగా గుర్తింపు పొందారు. అనంతరం నరేంద్ర మోదీ నాయకత్వం, బండి సంజయ్ పట్ల ఉన్న అభిమానంతో బీజేపీలో చేరి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. బండి సంజయ్ ఎక్కడ కార్యక్రమం నిర్వహించినా అక్కడికి చేరుకుని తన వంతు సేవలు అందించేవారని నాయకులు గుర్తు చేసుకున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జరిగిన ప్రమాదంలో కట్కం శంకర్ మృతి చెందడం బాధాకరమని బండి సంజయ్ పేర్కొన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన కార్యకర్తను కోల్పోవడం తీరని లోటని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగం శివకుమార్ రెడ్డబోయిన గోపి, . ్జ చెన్నమనేని వికాస్ రావు, చెన్నమనేని సత్యారావ్, బోయినపల్లి ప్రవీణ్ రావు, కో కన్వినర్ క్యాతం ధశరత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కరండ్ల మధుకర్, సర్పంచ్ దుంపల నివేదిత మనోజ్ రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

బాలుడి కుటుంబాన్ని పరామర్శించిన బండి



మేడిపల్లి, ప్రభాతవార్త:

మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన వడ్లగట్ట శేఖర్-భార్గవి దంపతుల కుమారుడు ఇటీవల గ్రామంలోని శివగంగలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం బాధిత కుటుంబాన్ని వారి నివాసంలో పరామర్శించారు. బాలుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన ఆయన, తల్లిదండ్రులను ఓదార్చుతూ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని వారికి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబ సభ్యులతో కొంతసేపు మాట్లాడిన బండి సంజయ్, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులున్నారు.



దొడ్డి కొమురయ్య ఆశయాల సాధనకు పాటుపడదాం

జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 4, ప్రభాతవార్త:

తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య ఆశయాల సాధన దిశగా ఐక్యంగా కలిసి పాటుపడదామని జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ అన్నారు. దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అదనపుకలెక్టర్ డేవిడ్, గ్రంధాలయ చైర్మెన్ అనీల్ కుమార్, ఏఎంసి చైర్మెన్ ఇరుకుల మంగ, డీఆర్ఓ దాసరి వేణులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ తొలి సాయుధ పోరాట యోధుడిగా కొమురయ్య విరోచిత పోరాటం చేశారని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా వెట్టిచాకిరికి గురవుతున్న పేద బడుగు, బలహీన వర్గాల విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిపి అరిగెల మల్లిఖార్జున్, బీసి సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రూప్నర్ రమేష్, యాదవ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు



పంట మార్పిడి, ఆయిల్ పామ్ సాగు పెంచాలి

సీఎస్ సంజయ్ జాజు

కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 04, ప్రభాతవార్త:



రాష్ట్రంలో పంట మార్పిడి విధానాలను విస్తృతంగా అమలు చేయడంతో పాటు ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వ్యవసాయ శాఖపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ 2026..27 సంవత్సరానికి రాష్ట్రంలో 85 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేసేందుకు లక్ష్యం నిర్దేశించామన్నారు. ఈ లక్ష్య సాధనకు జిల్లా యంత్రాంగం చొరవ తీసుకోవాలని సూచించారు. రైతులు పంట మార్పిడి విధానాలను అవలంబించేలా ప్రోత్సహించాలని, కూరగాయల సాగు వైపు దృష్టి పెట్టాలని తెలిపారు. సూక్ష్మ సేద్య పద్ధతులను రైతులు అనుసరించేలా అవగాహన కల్పించాలన్నారు.యూరియా, డీఏపీ, ఇతర కాంప్లెక్స్ ఎరువులను రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎరువులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షి ంచాలని వివరించారు.ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. జిల్లాల వారీగా ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. దేశంలోనే ఫార్మర్ రిజిస్ట్రీ నమోదులో తెలంగాణ 71.45 శాతంతో మొదటి స్థానంలో ఉందని వెల్లడించారు.వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి కాలానుగుణ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని, అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మండలాల వారీగా లక్ష్యాలను చేరుకునేందుకు ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. రైతుల అవసరాల మేరకు యూరియా సరఫరా చేస్తామని, పక్కదారి పట్టకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని వివరించారు.కాలానుగుణ వ్యాధుల నివారణకు తగిన చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ ఆసుపత్రులను స్వయంగా తనిఖీ చేశామని, వైద్యశాఖ అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డీఆర్వో రాథోడ్ రమేష్, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, డిపిఓ శ్రీనివాస్, డీఈవో భోజన్న తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట వీరుడు
దొడ్డి కొమురమ్మ

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, జూలై 4, ప్రభాతవార్త

నిజాం నిరంకుశ పాలనలో ప్రజల సంక్షేమం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ ఉద్యమంలో దొడ్డి కొమురయ్య అలుపెరుగని పోరాటం చేశారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య వర్ధంతి ఉత్సవాలకు వివిధ శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, వెనుకబడిన తరగతుల కులాల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో అణిచివేతకు గురవుతున్న ప్రజల ఆత్మగౌరవం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం ఉద్యమంలో దొడ్డి కొమురయ్య వీరోచిత పోరాటం చేశారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులపై చైతన్యపరిచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేశారని తెలిపారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం దొడ్డి కొమురయ్య చేసిన పోరాటం యువతకు మార్గదర్శకమని తెలిపారు. దేశ స్వాతంత్రం, ప్రజల సంక్షేమం కోసం విరోచితంగా పోరాడి, ప్రాణ త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దశలవారీ నిరసన కార్యక్రమంలో భాగంగా శనివారం సుల్తానాబాద్ మండల శాఖ అధ్యక్షుడు రమేష్‌బాబు ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆరు డీఏలను విడుదల చేయాలని, పీఆర్సీని ప్రకటించాలని, ప్రమోషన్లతో కూడిన బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు డి. శ్రీనివాసరావు, దామరపల్లి జయపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు విజేందర్‌రెడ్డి, వెంకన్న, సతీష్, స్రవంతి, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మ ణ్, స్నేహ, సునీత తదితరులు పాల్గొన్నారు.



ప్లాస్టిక్ వాడితే పదివేల జరిమానా

కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త:



ప్లాస్టిక్ వాడితే పదివేల జరిమానా విధించబడునని కాల్వ శ్రీరాంపూర్ గ్రామ సర్పంచ్ బంగారి రమేష్ అన్నారు. గ్రామ పంచాయతీలో వ్యాపార, వాణిజ్య, ఛాయా, టిఫిన్ హోటల్స్, చికెన్, మటన్ సెంటర్ యజమానులతో సర్పంచ్ నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఈ గ్రామంలో ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు వాడిన, ప్లాస్టిక్ గ్లాసులో టీ కాఫీలు పోసిన పదివేల జరిమానా వినించబడునని గ్రామపంచాయతీ తీర్మానం కూడా చేయడం జరిగింది అన్నారు. మటన్ చికెన్ అమ్మేవారు వాటిపై ఈగలు వాలకుండ జాలీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత వర్షాకాల సీజన్లో ఈగలు, దోమలు అధికంగా ఉంటాయని హోటల్స్ లో తిను పదార్థాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మటన్ చికెన్ వ్యాపారులు ఈగలు వాల కుండా వాటిని శుభ్రంగా ఉంచాలని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని గ్రామ ప్రజలను సర్పంచి కోరారు. ఇంటిలో నీటిని నిలువ ఉంచుకోకూడదని, దీని ద్వారా కూడా జరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ విషయంపై గ్రామ ప్రజలు వ్యాపారాలు సహకరించాలి అన్నారు.

బొడ్రాయి పునఃప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

జూలపల్లి,ప్రభాతవార్త:





జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో శనివారం రోజున బొడ్రాయి పునఃప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తో కలిసి పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్ పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, రఘువీర్ సింగ్ ప్రత్యేక పూజాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్మరికుంట గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో,పాడిపంటలతో సుబి క్షంగా ఉండాలని కోరుకోవడం జరిగింది. కుమ్మరికుంట గ్రామ పెద్దల ప్రత్యేక ఆహ్వానం మేరకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ని, రఘువీర్ సింగ్ ని మర్యాదపూర్వకంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరికుంట గ్రామ సర్పంచ్ సూర ప్రభుదాస్, ఉపసర్పంచ్ ఆవుల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ మేచినేని సంతోష్ రావు,మాజీ ఎంపిటిసి తమ్ముడవేన మల్లేశం, విసారపు వెంకటేశం,కొత్త శ్రీధర్,గ్రామ పాలకవర్గం సభ్యులు,గ్రామ నాయకులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పాఠశాల లో పిల్లల చదువు హాజరు గురించి అడిగి తెలుసుకున్న సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ బడి పిల్లలకు అన్ని వసతులు యోగా డిజిటల్ క్లాస్ లు భోజనం వసతుల ఏర్పాట్లను పరిశీలించి పరిశీలించి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన వసతులు ఉన్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతీష్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ, సిద్దయ్య, శోభ ఆయాలు పాల్గొన్నారు



అంబరాన్నంటిన జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు

గజమాలతో నర్సింగ్ రావు కు సన్మానం

రక్తదానం చేసిన అభిమానులు కార్యకర్తలు



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర వేలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు మెట్‌పల్లి పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్పల్లి పట్టణంలోని వై కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు హాజరయ్యేందుకు జువ్వాడి నర్సింగరావు హైదరాబాదు నుండి బయలుదేరారు. మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. అనంతరం మెట్‌పల్లి పట్టణంలోని వై కన్వెన్షన్ హాల్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి మరోసారి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు నందయ్య , మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, మాజీ జెడ్పీటీసీ ఆకుల లింగారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రైసుద్దీన్ వివిధ గ్రామాల నాయకులు సర్పంచులు మాట్లాడుతూ, హైదరాబాద్ లో కాకుండా కార్యకర్తల అభిప్రాయం మేరకు నియోజకవర్గం లోనే జన్మదిన వేడుకలు నిర్వహించడం జువ్వాడి నర్సింగరావు కార్యకర్తలపై ఉన్న అభిమానానికి నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.కోరుట్ల నియోజకవర్గంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల అభివృద్ధితో పాటు సీఎం సహాయనిధి, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల అమలులో కూడా ముందంజలో నిలిచారని కొనియాడారు. జువ్వాడి నర్సింగరావు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు అభిమానులు కార్యకర్తలు రక్తదానం చేశారు. అభిమానులు, కార్యకర్తలకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావుతో పాటు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి,మాజీ జెడ్పీటీసీ ఆకుల లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రైసుద్దీన్, కాంగ్రెస్ కౌన్సిలర్లు, సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

దొడ్డి కొమురయ్య సేవలు ఎనలేనివి

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.



మెట్‌పల్లి, ప్రభాతవార్త: తెలంగాణ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య సేవలు ఎనలేనివని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా పట్టణంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి శనివారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పూలమాల వేసి,ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి తొలి అమరుడిగా నిలిచిన దొడ్డి కొమురయ్య చేసిన త్యాగం చిరస్మరణీయ మన్నారు. సామాజిక న్యాయం,రైతుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని,ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈకార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర నాయకులు కోట రమేష్,కోరే రమేష్,కోట మహేష్,నరసింహులు, మధు,సురేష్,రాజేందర్, భూమేష్, రమేష్, మనోజ్,వినయ్, జైపాల్, సంతోష్, దర్మేందర్, భాస్కర్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ లో.. మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 80 వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల రాజారామ్,కురుమ సంఘం అధ్యక్షులు మొండి మహేష్, ఉపసర్పంచ్ కసాడి తిరుపతి,కార్యదర్శి కందరి మహేష్,జిపివో మాతె రాజేష్,విడిసి చైర్మెన్ గాండ్ల సంపత్,వైస్ చైర్మన్ నోముల రవి,నాయకులు మొండి మురళి,మొండి భూమేష్,చౌటుపల్లి అంజయ్య,కురుమ సంఘం సభ్యులు,వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆర్డీవోకు వినతి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

టిపియూఎస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెట్పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం పట్టణంలో ఆర్డీవో నరసింహారావుకు శనివారం వినతిపత్రం అందచేశారు.ఇందులో భాగంగా ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలైన పిఆర్సి ప్రకటన వెంటనే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న 6 డిఏ ల మంజూరు, ఈకుబేర్ పెండింగ్ బిల్లుల చెల్లింపు,పాత పెన్షన్ అమలు వంటి కీలక అంశాలను వెంటనే పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అనంతరం తపస్ మండల అధ్యక్షులు మనోజ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఉద్యోగులకు న్యాయంగారావలసిన 6 డీఏ లను పి ఆర్సీ ని వెంటనే ప్రకటించాలని,పెండింగ్ లో ఉన్న అన్ని బిల్స్ ను మంజూరు చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఉపాధ్యాయ ఉద్యోగుల ఉద్యమ కార్యచరణను ఉధృతం చేయాల్సి వస్తుందని తెలిపారు.అలాగే



పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగులకు అల్పాహారం మధ్యన భోజనం అనే విషయం ఏనాడు ఏ ఉద్యోగి కోరలేదని,ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయంగా అందాల్సిన ఆర్థికపరమైన అంశాలను పరిష్కరించి, ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్,జిల్లా బాధ్యులు శ్రీలత,మండల బాధ్యులు వేణు,కార్తిక్,రాజ్ కుమార్,రాజేశ్, సరస్వతి,గంగాజల,తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్

మల్లాపూర్,ప్రభాతవార్త:

మండలంలోని ముత్యంపేట, రాఘవపేట, ఒబులాపూర్ తండా, మొగిలిపేట, ధామ్రాజ్ పల్లి, వాల్గొండ, మల్లాపూర్, గొర్రెపల్లి, రేగుంట, సాతారం, చిట్టాపూర్, కుస్తాపూర్ గ్రామాల్లో శనివారం రోజున కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి 36 మంది లబ్ధిదారులకు రూ.11,52,000/ల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాస్, సర్పంచ్ చిట్యాల లక్ష్మ గౌడ్, వార్డ్ మెంబర్లు గంగరాజన్ చంద్రయ్యసంత్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి దేవ మల్లయ్య రామ్ రెడ్డి గౌరు నాగేష్, రవి కుమార్ యాదవ్, మేకల సతీష్ ముధం శరత్, మరొక గంగ రాజ్యం, పెద్దిరెడ్డి లక్ష్మ గౌడ్,జై బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త

అంగన్వాడి కేంద్రంలో సామూహిక సీమంతం

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :



పట్టణంలోని న్యూ బోయవాడ అంగన్వాడి కేంద్రంలో సామూహిక సీమంతం, అన్నప్రసన, టి హెచ్ ఆర్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 14 వార్డు కౌన్సిలర్ ధోనికెల శిరీష నవీన్ పాల్గొని వారు మాట్లాడుతూ...సామూహిక శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించి గర్భిణీలకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించి బాలమృతం యొక్క ఉపయోగాలు తెలియజేశారు 7 నెలలు నిండిన పిల్లలకు బాలమృతం కోడిగుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ప్రతిభ, అంగన్వాడీ టీచర్ రజిని, వార్డు మేడం చంద్రకళ, ఏఎన్ఎం ఆశా వర్కర్ వార్డ్ సభ్యులు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్, ఆర్యవైశ్య యువజన నేతకు ఘన సన్మానం

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ని, అలాగే తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం అదనపు ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన మైలారపు రాంబాబుని వేములవాడ ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం ప్రతినిధులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వేములవాడ ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం ప్రతినిధులు తాటికొండ పవన్ కుమార్, జిల్లా రమేష్ లు లింబాద్రికి, రాంబాబుకు శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాంబాబు కి రాష్ట్ర స్థాయి బాధ్యతలు రావడం ఆర్యవైశ్య సమాజానికి గర్వకారణమని, లింబాద్రి ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసిన మెట్‌పల్లి బీజేపీ కౌన్సిలర్లు

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త: కథలాపూర్ మండల పర్యటన ముగించుకుని కోరుట్లకు విచ్చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను శనివారం మెట్‌పల్లి మున్సిపల్ కౌన్సిలర్లు బోడ్ల రమేష్, అరిగెల అనూష రాకేష్, అరిసె వనజ మురళి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు సుంకేటి విజయ్, తాళ్లపెల్లి సతీష్ గౌడ్ తదితరులు పాల్గొని కేంద్ర మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు



మార్కెట్ నిర్మాణ హామీ హర్షిస్తూ పాలాభిషేకం



గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలో కేసీఆర్ రైతు మార్కెట్ పేరిట మార్కెట్ నిర్మాణానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ హామీ ఇవ్వడాన్ని హర్షిస్తూ శనివారము కెసిఆర్, కేటీఆర్, రవీందర్రావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మోడల్ మార్కెట్ షెడ్ నిర్మించాలని కోరుతూ శుక్రవారం పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పార్టీ నాయకులు ఎమ్మెల్యే కేటీఆర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. అందుకు షెడ్డు నిర్మాణానికి సానుకూలంగా స్పందించారు. దీంతో నిర్మించ తలపెట్టిన స్థలంలో కెసిఆర్, కేటీఆర్, రవీందర్రావు లతో కూడిన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి లతోపాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులతో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలకు వంట పాత్రలు అందజేత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని కందికట్కూర్ ప్రభుత్వ పాఠశాలకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతలపెల్లి వేణు రావు శనివారం వంట పాత్రలు అందించారు.పాఠశాలకు అవసరమైన పలు వస్తువులు అందించి అభివృద్ధికి చేయూతనిచ్చిన ఆయన తాజాగా మధ్యాహ్న భోజన నిర్వహణ కోసం అవసరమైన వంట పాత్రలు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది మాట్లాడుతూ చింతలపెల్లి వేణురావు అందిస్తున్న సహాయ సహకారాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు.సమాజ సేవ పట్ల ఆయనకున్న నిబద్ధత అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ అజయ్,వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా లో డ్రగ్స్,గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు.

తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నార్కోటిక్ జాగిలంతో తనిఖీలు.

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు కిరాణా షాప్ లు,పాన్ షాప్స్,విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు ఆర్.ఐ ఆధ్వర్యంలో నార్కోటిక్ జాగిలం సహాయంతో శనివారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్,గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా,క్రయ, విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని తెలిపారు. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాన్ షాపులు,కిరాణా దుకాణాలు, బస్టాండ్లు వంటి ప్రజా రద్దీ ప్రాంతాలు, విద్యాసంస్థల పరిసరాల్లో నార్కోటిక్ జాగిలాల సహాయంతో తరచూ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని పేర్కొంటూ, వాటి దుష్పరిణామాలపై ప్రజలు,విద్యార్థులు, యువతలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.డ్రగ్స్ లేదా గంజాయి విక్రయం,రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా తెలంగాణ ఈగల్ ఫోర్స్ హెల్ప్‌లైన్ 8712671111కు లేదా సమీప పోలీస్ అధికారులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

శానిటైజేషన్ కిట్ల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం గజసింగ వరం గ్రామంలో క్రిబ్ కో ఎరువుల కంపెనీ ఆధ్వర్యంలో శనివారము శానిటైజేషన్ కిట్లను పంపిణీ చేశారు. సహకార వారోత్సవాలను పురస్కరించుకొని సింగిల్ విండో పరిధిలోని గజసింగ వరం గ్రామంలో క్రిబ్ కో ఎరువుల కంపెనీకి చెందిన ప్రతినిధులు కిట్లను అందజేశారు. స్వచ్ఛత లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, హెల్త్ సెంటర్, గ్రామ పంచాయతీకు డస్ట్ బీన్ డబ్బాలు, కెమికల్ పాకెట్స్, బ్లీచింగ్, కార్మికుల కు హ్యాండ్ గ్లౌజ్ తదితర శనిటైజేషన్ సామాగ్రిని వారు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల, తహసీల్దార్ మారుతి రెడ్డి, క్రిబ్కో కరీంనగర్ జిల్లా మేనేజర్ కాశోజు హరీష్, సింగిల్ విండో సీఈఓ రాజిరెడ్డి, ఉప సర్పంచు భాస్కర్, డైరెక్టర్ లు బోయిని నర్సయ్య, చెరుకూరి మురళి లతోపాటు ఉపాధ్యాయులు, అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి అంకితభావంతో పని చేయాలి

మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తిరుపతి గౌడ్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ పిలుపునిచ్చారు. శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ గ్రామాన పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ మరింత ఆదరణ పొందే విధంగా కృషి చేయాలని కోరారు. పార్టీకి వెన్నుముకనే పార్టీ కార్యకర్తలని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, విధానాలకు కట్టుబడి పనిచేసి పార్టీ ప్రతిష్ట పెంచాలని కోరారు. నూతన అధ్యక్షుడు తిరుపతి గౌడ్ ను ఈ సందర్భంగా పలువురు సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా మండల స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్యూమరేషన్ ఫారాల్లో వివరాలు పక్కాగా నింపాలి

తహసీల్దార్ రాచకట్ల సురేష్



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని ఆయా గ్రామాల బూత్ స్థాయి అధికారులు ఎన్యూమరేషన్ ఫారాలను పక్కాగా నింపాలని స్థానిక తహసీల్దార్ రాచకట్ల సురేష్ పేర్కొన్నారు.మండల కేంద్రములో శనివారం బి ఎల్ ఓ లకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఎన్యూమరేషన్ ఫారాలు ఓటర్లకు పంపిణి అనంతరం తిరిగి తీసుకునే క్రమములోవివరాలు ఖచ్చితంగా నింపి ఆన్లైన్ చేయాలన్నారు.గ్రామాన్ని సందర్శించినప్పుడు సర్ నమోదు తీరును పరిశీలించడమే కాకుండా,ఎదురవుతున్న సమస్యల గురించి ఎన్యుమరేటర్లను అడిగి తెలుసుకున్నారు.పారదర్శకంగా బూత్ స్థాయి అధికారులు పని చేయాలన్నారు.ఎలాంటి అనుమానాలు ఉన్న సంబంధిత అధికారులతో నివృత్తి చేసుకోవాలని తహసీల్దార్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు,సంతోష్,శశి,శిక్షకులు సందీప్ రెడ్డి, సూపర్ వైజర్లు,గ్రామ పాలనాధికారులు,బి ఎల్ ఓ లు ఉన్నారు.

విద్యుత్ షాకుతో పాడి గేదె మృతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం నర్మాల గంగమ్మ ఆలయ సమీపంలో విద్యుత్ షాకు తో శనివారం ఒక పాడి గేదె మృతి చెందింది. మండల కేంద్రానికి చెందిన ఈరవేణి నరసయ్య కు చెందిన పాడి గేదె మేతకోసం చెరువు గట్టు వెంబడి పోతుండగా అప్పటికే తెగివున్న విద్యుత్ వైర్ల షాక్ తగిలి మృత్యువాతకు గురైంది. గత 15 రోజుల క్రితం భారీగా వీచిన గాలి దుమారానికి విద్యుత్ స్తంభాలు విరిగి వైర్లు తెగి కింద పడ్డాయి. అప్పటినుండి నేటి వరకు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు మరమ్మతులు చేయకపోవడం విద్యుత్ షాకు తగిలి గేదె మృతి చెందినట్లు ప్రాంత ప్రజలు వాపోయారు. పాలీ గేదె మృతితో రూ. 60 వేలు కోల్పోయినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వపరంగా నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

సిరిసిల్ల వార్త



ప్రభుత్వ విప్ ఆది,కేకే ను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజు

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన మునిగేలా రాజు, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ జె (టోనీ) ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన మునిగేలా రాజుకు ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేసి, మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.అనంతరం మునిగేలా రాజు,మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కే.కే. మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మండలంలో పార్టీ విస్తరణ,కార్యకర్తల సమన్వయం, సంస్థాగత నిర్మాణ బలోపేతంపై చర్చించారు.పార్టీ అభివృద్ధి కోసం క్షేత్రస్థాయిలో కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని కే.కే. మహేందర్ రెడ్డి సూచించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానానికి మునిగేలా రాజు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ తంగళ్లపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసిన పట్టణ అధ్యక్షులు సూర దేవరాజు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త

: సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజ్ శనివారం హైదరాబాదులో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిశారు. సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడిగా నియమాకానికి సహకరించిన మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు సూర దేవరాజు తెలిపారు . అనంతరం మంత్రి పొన్న ప్రభాకర్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేయాలని అన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు . సిరిసిల్ల లో పద్మశాలి సమస్యల ఉంటే నా దృష్టికి తీసుకురావాలని అన్నారు. వీరి వెంట చేనేత పట్టణ అధ్యక్షులు గుడిశెట్టి బాలరాజు పద్మశాలి డైరెక్టర్ ఆడెపు ప్రసాద్, సిరిసిల్ల పట్టణ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి కలీం ,సదుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

రైతాంగ పోరాటానికి దొడ్డి కొమురయ్య త్యాగం స్ఫూర్తిదాయకం

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య త్యాగం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బీసీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జిల్లా కలెక్టర్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య పోరాటం తెలంగాణ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం ఆయన త్యాగనిరతి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతి కోసం నిబద్ధతతో పనిచేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, బీసీ అభివృద్ధి శాఖ అధికారి సౌజన్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, కురుమ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తి

దొడ్డి కొమురయ్య కురుమ వర్ధంతి సందర్భంగా
నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ 80వ వర్ధంతి సందర్భంగా జగిత్యాల పట్టణ ధర్మపురి రోడ్డులో విజయపురిలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి,కౌన్సిలర్ లు చెట్టే గంగాధర్ , దయాళ చంద్రకళ శంకర్, కోరే జయ గంగమల్లు,పిట్ట ధర్మరాజు,చీటి లక్ష్మీ నారాయణ,కూతురు శేఖర్,మమత రామకృష్ణారెడ్డి, దుమల రాజ్ కుమార్,జుంబర్తిరాజ్ కుమార్,మాజీ కౌన్సిలర్ కుసరి అనిల్



కుమార్, జిల్లా యూత్ ఉప అధ్యక్షులు సాయి, పట్టణ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు,కురుమ సంఘం అధ్యక్షుడు పుల్ల మల్లయ్య, దయాళ మల్లారెడ్డి కురుమ సంఘం సభ్యులు ,పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో క్యాన్సర్ కేర్ అవగాహన కార్యక్రమం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ కేర్ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కంపెనీ క్లస్టర్ హెడ్ ప్రసాద్ రెడ్డి సలహా,సూచనల మేరకు సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉద్యోగులు లెంకల శ్రీకాంత్,ఆవునూరి మహేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీనియర్ మేనేజర్ ఆవునూరి మహేష్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి వల్ల క్యాన్సర్ మహమ్మారి బారిన పడే వారి సంఖ్య పెరుగుతోందని,ప్రతి తొమ్మిది మందిలో ఒకరికి క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.క్యాన్సర్ రావడం వల్ల రోగితో పాటు ఆ కుటుంబం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందని,అందుకే దీనిని సరైన సమయంలో గుర్తించి చికిత్స అందించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.క్యాన్సర్ బారిన పడిన వారు సరైన వైద్యం తీసుకుంటూ,మంచి పోషకాహారం తినాలని,ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ ఆరోగ్య నియమాలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా మద్యపానాన్ని పూర్తిగా మానేయాలని పిలుపునిచ్చారు.క్యాన్సర్ వల్ల వచ్చే ఆర్థిక నష్టాల నుండి కుటుంబాలకు రక్షణ కల్పించేందుకు టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా 'సంపూర్ణ క్యాన్సర్ కేర్ సురక్ష' అనే అద్భుతమైన పాలసీని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆయన వివరించారు.కంపెనీలో ఇలాంటి మరెన్నో మంచి పాలసీలు అందుబాటులో ఉన్నాయని,వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థకు చెందిన పలువురు లీడర్లు,అడ్వైజర్లు,సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సమిష్టి కృషితోనే మండల ప్రగతి, వర్షాకాల వ్యాధుల కట్టడి

మండల యంత్రాంగం పటిష్ట కార్యాచరణ

బీర్ పూర్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో ఒకే రోజు రెండు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలపై మండల అధికారులు యంత్రంగం నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాలు విజయవంతమయ్యాయి. ప్రజా ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా, గ్రామ ప్రగతి లక్ష్యంగా బీర్పూర్ మండల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు క్షేత్రస్థాయి సిబ్బంది సమిష్టిగా చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు కొనియాడుతున్నారు. 2026 27 ఆర్థిక సంవత్సరానికి గానూ 16వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీపై స్థానిక రైతు వేదిక నందు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, నిధుల సద్వినియోగంపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు దిశానిర్దేశం చేశారు.మరోవైపు వర్షాకాలం సంభవిస్తున్న తరుణంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలను కాపాడేందుకు బీర్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సారంగాపూర్ పరిధిలో ముందస్తు జాగ్రత్తలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. వ్యాధుల కట్టడికి మండలంలో విస్తృతంగా హౌస్ టు హౌస్ ఫీవర్ సర్వే నిర్వహించాలని, నిల్వ ఉన్న నీటిలో దోమల లార్వా పెరగకుండా డ్రైలీ డ్రై



డే పాటించేలా ప్రజలను చైతన్యపరచాలని అధికారులు నిర్ణయించారు. నీటి గుంటలలో ఆయిల్ బాల్స్ వేయడం, బావులలో క్లోరినేషన్ ప్రక్రియను నిరంతరం చేపట్టాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు.దీనితో పాటు పిల్లల ఆరోగ్య పరిరక్షణకై రాబోయే జూలై 13న దేశవ్యాప్తంగా చేపట్టబోయే "జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం" ఎండి ప్రోగ్రామ్‌లో భాగంగా 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి ఒక్కరికీ అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు మరియు కాలేజీల ద్వారా తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేయించాలని ఎం ఈ ఓ నాగభూషణం స్పష్టం చేశారు. ఈ ఉమ్మడి సమావేశాలలో బీర్పూర్ ఎంపీడీఓ భీమేష్,ఎంపీఓ మధుసూదన్, ఎంఈఓ నాగభూషణం,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాహుల్, హెచ్.ఎస్ ఓ కిషోర్ పవార్‌లతో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పిఆర్‌సిని ప్రకటించిడి.ఏలను తక్షణమే మంజూరు చేయాలి

తపస్ రాష్ట్ర కార్యదర్శి బోనగిరి దేవయ్య



జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను తక్షణమే మంజూరు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి బోనగిరి దేవయ్య డిమాండ్ చేశారు.రాష్ట్ర శాఖ పిలుపులో భాగంగా తపస్ జగిత్యాల అర్బన్, రూరల్ మండల శాఖల ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్‌కు ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యలపై శనివారం ఒక వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. నూతన పీఆర్సీ ప్రకటనతో పాటు,ఈకుబేర్‌లో నిలిచిపోయిన పెండింగ్ బిల్లులను, ఉపాధ్యాయుల మెడికల్ బిల్లులను తక్షణమే చెల్లించాలని కోరారు.అదేవిధంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి విషయాలను ఏనాడూ ఎవరూ కోరలేదని, ఉద్యోగులకు న్యాయంగా అందాల్సిన ఆర్థికపరమైన అంశాలను పరిష్కరిస్తే చాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ప్రసాదరావు,కొక్కుల రాజేష్,మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కట్ట రామకృష్ణ,రాజేశ్వర్, రమేష్,జిల్లా బాధ్యులు సాయిని శ్రీనివాస్,బాలాజీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



బిజెపి కార్మిక విభాగం జిల్లా కన్వీనర్‌గా కట్ట విజయ్ కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త



భారతీయ జనతా పార్టీ కార్మిక విభాగం జగిత్యాల జిల్లా కన్వీనర్ గా పట్టణానికి చెందిన కట్ట విజయ్ కుమార్ ను నియమిస్తూ బిజెపి కార్మిక విభాగం రాష్ట్ర కన్వీనర్ అందే శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. విజయ్ కుమార్ గతంలో సమాజానికి అందించిన సేవలు, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, సమర్థతను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించినట్లు శ్రీనివాస్ తన ఉత్తర్వులో పేర్కొన్నారు. విజయ్ కుమార్ తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ బిజెపి కార్మిక విభాగం బలోపేతానికి కృషి చేయాలని కోరారు. నియామక ఉత్తర్వులను నిజామాబాద్ ఎంపీ అరవింద్ విజయ్ కుమార్ కు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో బిజెపి కార్మిక విభాగం జిల్లా కన్వీనర్ గా నియమించిన రాష్ట్ర కన్వీనర్ అందే శ్రీనివాస్, తన నియామకానికి సహకరించిన ఎంపి ధర్మపురి అరవింద్, రాష్ట్ర నాయకురాలు భోగ శ్రావణి, జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు జిల్లా నాయకులకు బిజెపి కార్యకర్తలకు విజయకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

స్వామి వివేకానందకు ఘన నివాళులు

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త



స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ సి స్ రాజు ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు చిట్ల గంగాధర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత అని, ఆయన చూపిన దేశభక్తి, సేవా భావం, నైతిక విలువలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అరవ లక్ష్మి, జింక రామాంజనేయులు, సింగం గంగాధర్, చీట్ల గంగాధర్ వేముల పోచామల్లు, నాయిని సంజీవ్ రావు, వేముల దేవరజం, వొరుగంటి ప్రభాకర్ రావు, గండ్ర ప్రవీణ్ రావు, నరెందుల శ్రీనివాస్, ఎడమల వెంకట్ రెడ్డి, బొందుకూరి శ్రీనివాస్, చిలుక రాజన్న, కస్తూరి శంకర్, జనయ్యా, భారత్ సురక్ష సమితి నాయకులు పాల్గొన్నారు.

మహనీయుల సేవలు చిరస్మరణీయం

జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మహనీయుల సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ కొనియాడారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఘన నివాళి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించగా, కలెక్టర్ బి.సత్యప్రసాద్ హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు ఉద్యమ సాయుధ దశలో చేసిన పోరాటాన్ని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి కె. జయరాజ్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కిషన్, కలెక్టరేట్ సిబ్బంది, మరియు తదితరులు పాల్గొన్నారు.



వానాకాలం పంట కొనుగోళ్లకు ముందస్తు ప్రణాళిక

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

రానున్న వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు ఇప్పటినుండే ప్రణాళిక రూపొందిస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సంచాలకుడు శ్యాం ప్రసాద్ లాల్ పేర్కొన్నారు. వానా కాలం పంట కొనుగోళ్లకు 100 రోజుల ముందస్తు ప్రణాళిక, గత ఖరీఫ్ లో సేకరించిన ధాన్యం మిల్లింగ్ తదితర అంశాలపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు,



పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్లతో శనివారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ రానున్న వానాకాలం పంట కొనుగోళ్లకు ఇప్పటినుండి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గత యాసంగిలో మిల్లర్లు, అధికారుల సమన్వయ సహకారంతో రాష్ట్రంలో సుమారు 82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని వివరించారు. రానున్న వానాకాలం కొనుగోళ్లకు అధికారులు, మిల్లర్లు సమన్వయంతో ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. ఈ వానాకాలంలోనూ 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేస్తున్నామని, ఇందుకు తగిన ట్టుగా సమాయత్తం అవ్వాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు ముగిసేలోగా వంద శాతం ధాన్యం మిల్లింగ్ లక్ష్యాలను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. సీఎంఆర్ లక్ష్యాలను సకాలంలో చేరుకోవడానికి అవసరమైతే మిల్లుల్లో పని గంటలను పెంచి, నిరంతరా యంగా మిల్లింగ్ ప్రక్రియ కొనసాగేలా చూడాలన్నారు. ప్రభుత్వం నుండి ప్రతి మిల్లుకు ఒక మానిటరింగ్ అధికారిని నియమించాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ అధికారులు, తహసీల్దార్లు నిరంతరం క్షేత్రస్థాయిలో రైస్ మిల్లులను సంద ర్శించి మిల్లింగ్ ప్రక్రియను పర్యవేక్షి ంచాలని సూచించారు. ఈ సమావే శంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్లు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు ఘన నివాళి..

రోశయ్య సేవలు చిరస్మరణీయం..కలెక్టర్ చిత్రా మిశ్రా..

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆర్థిక వ్యవహారాల్లో అపార అనుభవం కలిగిన స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగాకలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ప్రజాసేవలు, రాజకీయ జీవితం, పరిపాలనా దక్షతను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోశయ్య నిరాడంబర జీవనశైలితో, నిజాయితీతో ప్రజలకు సేవలు అందించి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఆర్థిక మంత్రిగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సమర్థంగా నిర్వహించిన ఆయన, ముఖ్యమంత్రిగా ప్రజా సంక్షేమం, పరిపాలనలో పారదర్శకతకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. రాజకీయాల్లో విలువలు, క్రమశిక్షణ, నిబద్ధతకు ఆయన నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొని రోశయ్యకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో స్వామి, ఆర్డీవోలు షర్మిల, జల కుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీరామ్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం...

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని.. ఆయన పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శనీయమని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. శనివారం



కలెక్టరేట్ ఆడిటోరియంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఉన్నతాధికారులు దొడ్డి కొముర య్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవా లన్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్,వివిధ శాఖల అధికారులు,కురుమ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక సహకార సంఘాలు రైతన్నలకు అండగా నిలవాలి

ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి.

.మానకొండూర్ సొసైటీ ప్రమాణ స్వీకారోత్సవం..

మానకొండూర్, ప్రభాతవార్త :

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతన్నలకు అండగా నిలవాలని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, రాష్ట్ర డాక్టర్ సెల్ అడ్వైజర్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం మానకొండూర్ సింగిల్ విండో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్స వానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యా రు. ముందుగా మానకొండూర్ సింగిల్ విండో చైర్మన్ నాగిశెట్టి రాజయ్య, డైరెక్టర్లుగా ఏనుగుల చొక్కారెడ్డి(సదాశివపల్లి), కత్తెర్ల రాజు (అన్నారం), మంగురపు నర్స వ్వ(అన్నారం), గోని



తిరుపతిగౌడ్ (చెంజర్ల), గాలి మొగిలి(చెంజర్ల), కొట్టె అంజిరెడ్డి (ఈదుల గట్టెపల్లి), ఎం.రామకృష్ణ (గంగిపల్లి), దూలం దేవేంద్ర (కొండపలకల), కొలిపాక మొగిలి(కొండపలకల), బుర్ర శ్రీకాంత్ (మద్దికుంట), కుర్ర వెంకటస్వామి (మానకొండూర్), ఏగోళపు శ్రీనివాస్ గౌడ్(ముంజంపల్లి) లు ప్రమాణస్వీకారం చేపట్టా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. సొసైటీలో రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమలరెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, నందగిరి రవీంద్ర చారి, తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, బుర్ర శ్రీధర్ గౌడ్, ఎట్ల సత్యనారాయణ, కొండ్ర సురేష్, కనకం అశోక్, జిల్లా అధికారి శైలజ, సొసైటీ సీఈవో లక్ష్మారెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని పచ్చునూర్ గ్రామంలో దాసారం సదానందం కుమారుడు కార్తీక్ అనేది యువకుడు ఇటీవల సిద్దిపేట జిల్లాలో ప్రమాదవశత్తు మృతి చెందాడు. శనివారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు శేఖర్ గౌడ్, మండల నాయకులు శాతరాజు యాదగిరి, గోపాల్ రెడ్డి, గ్రామ శాఖ బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



కరీంనగర్ వార్త



కొలువుదీరిన కొత్త పాలకవర్గాలు

పోరండ్ల చైర్మన్ గోపు మల్లారెడ్డి

నుస్తులాపూర్ చైర్మన్ గా మోరపల్లి రమణారెడ్డి

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు నియామకమైన కొత్త పాలవర్గాలు శనివారం కొలువుదీరాయి.పోరండ్ల సింగిల్ విండో చైర్మన్ గోపు మల్లారెడ్డి తిమ్మాపూర్ మండలంలోని పోరండ్ల, నుస్తులాపూర్ సింగిల్ విండోలకు చైర్మన్లు, డైరెక్టర్లను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి.పోరండ్ల సొసైటీ చైర్మన్ గా గోపు మల్లారెడ్డి, డైరెక్టర్లుగా జాల లక్షి ్మ, ఐతం వెంకటయ్య, పెండ్యాల కొండల్ రెడ్డి, పైడిపల్లి స్వామి, మాదన అంజయ్య, బొజ్జ పరుషరాములు, యాళ్ల రమ, బి.ఎల్లయ్య, సింగిరెడ్డి నర్సింహారెడ్డి, సుధగోని ఆంజనేయులు, జేజెల కనుకమ్మ, పారునంది దుర్గయ్యలు ప్రమాణం చేశారు. నుస్తులాపూర్ సింగిల్ విండో చైర్మన్ మోరపల్లి రమణారెడ్డి రమణారెడ్డి నుస్తులాపూర్ సింగిల్ విండో కొత్త కార్యవర్గం కొలువుదీరింది. చైర్మన్ గా మోరపల్లి రమణారెడ్డి, డైరెక్టర్లుగా జక్కుల కేశవులు,పాకాల మంజుల, కాసర్ల సంపత్, గుంటి వేణు, పోల్సాని సత్యనారాయణరావు, కెంసారపు రాజయ్య, పొన్నాల చిరంజీవి, కొమ్మెర మల్లారెడ్డి, ఇనుకొండ వీరచంద్రారెడ్డి, నరహరి సుధాకర్ రెడ్డి, తమ్మనవేణి రాములు యాదవ్, ఉప్పులేటి శాంతమ్మలు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్షి ్మనారాయణ గౌడ్, మాజీ ఎంపీపీలు కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మామిడి అనిల్ కుమార్, బుధారపు శ్రీనివాస్,సిరిగినేని కొండల్ రావు,కొత్త తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడికల్ లో...

తాడికల్ సింగిల్ విండో చైర్మన్ గా కీసర సంపత్, డైరెక్టర్లుగా కల్లెపల్లి రాజయ్య,తుమ్మేటి కొండల్ రెడ్డి, గీట్ల గోపాల్ రెడ్డి, సంబు తిరుపతి, గాజుల లస్మవ్వ, సుద్దాల రాజేందర్, జనగాం రాజయ్య,తిరుపతి సమ్మయ్య, పింగళి జయలక్షి ్మ, తాళ్లపల్లి కొమురయ్య ఓదెల రాజయ్య , కలకుంట్ల సత్యనారాయణ రావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ,పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు దుర్గం తిరుపతి,అజయ్ తోపాటు పలువురు సర్పంచులు, పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

మెట్ పల్లి లో..

.మెట్ పల్లి సింగిల్ విండో పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. చైర్మన్ గా గాజుల మహేశ్, డైరెక్టర్లుగా పొన్నోజు సదానందం, నాంపెల్లి శ్రీనివాస్ ,పెద్ది ముత్తారెడ్డి, అంబాల కోటి , గాజుల నిర్మల, బొల్లిపల్లి శ్రీనివాస్ , అంగిడి సారయ్య, బొమ్మెన గట్టయ్య ,దుబ్బాల సమ్మక్క ప్రమాణ స్వీకారం చేశారు. మెట్పల్లి సింగిల్ విండో ముఖ్యకార్యనిర్వహణాధికారి సదయ్య వీరిచేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గొట్టె మధు తదితరులు పాల్గొన్నారు.

గద్దపాకలో...

గద్దపాక ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన పాలకవర్గం శనివారం ప్రమాణస్వీకారం చేసింది. చైర్మన్ గా గోపగోని బస్వయ్య గౌడ్, డైరెక్టర్లుగా చింతిరెడ్డి రాజిరెడ్డి, రేవెల్లె ఓదెలు, పలకల కరుణాకర్ రెడ్డి, బైకం సతీష్. శనిగరపు రాజు, గాజుల రాజేశ్వరి, గట్టు రాధ, మేచినేని రామారావు, గుర్రం మహేందర్, ఎం.యాదయ్య, పోరెడ్డి స్వరూప, పెసరు మల్లేశం ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా సహకారశాక ఆడిటర్ తిరుమల్ రావు వారిచేత ప్రమాణం చేయించారు.



జమ్మికుంట కార్తీకేయ సోలార్ సంస్థకు సూర్యఘర్ అవార్డు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

భారత ప్రభుత్వం దేశ వ్యాప్తంగా రానున్న రోజుల్లో ప్రజల అవసరాలకు డిమాండ్ కు తగ్గట్టుగా విద్యుత్ ఉత్పత్తిని దృష్టిలో పెట్టుకోని ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి సూర్యఘర్ ముక్తి బిజిలి యోజన పథకం కింద పట్టణాలలో, గ్రామాలలో డొమెస్టిక్, నాన్ డొమెస్టిక్ రంగాలకు సబ్సిడీ రూపంలో సోలార్ విద్యుత్ ను దేశ వ్యాప్తంగా అధిక మొత్తంలో వేలాది మెగా వాట్ల ఉత్పత్తిని చేసేందుకు ప్రవేశపెట్టిన సూర్యఘర్ పథకానికి కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని కార్తీకేయ పవర్ సోలార్ (టాటా డిస్ట్రిబ్యూటర్స్)సంస్థకు తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లాలో అత్యధికంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో కనెక్షన్లు ఇచ్చి 1100 కిలోవాట్స్ ఉత్పత్తి చేస్తున్న కార్తీకేయ పవర్ సోలార్ కు డైమాండ్ క్యాటగిరిలో ప్రథమ బహుమతి అందజేశారు. శుక్ర, శనివారాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్టణంలో గదిరాజ్ ప్యాలెస్ కన్వెన్షన్ లో రెండు రోజుల పాటు జరిగినా గ్లోబల్ సోలార్ ఎక్స్ పో 2026 విశాఖపట్టణం అవార్డుల ప్రధానోత్సవంలో గ్లోబల్ సిఈవో ఆనంద్ గురు అధ్యక్షతన జరిగింది. దేశంలోని అనేక రాష్ట్రాల నుండి అత్యంత ప్రముఖ సోలార్ కంపెనీలు 100కు పైగా పాల్గొన్నాయి. రెండు రోజులపాటు జరిగినా ఈ కార్యక్రమానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు అనేక రాష్ట్రాలకు చెందిన సుమారు 10,000 మంది ప్రతినిధులు కార్యక్రమాలలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి 2026 సంవత్సరానికి గాను 3 బహుమతులు వచ్చాయి. అందులో కరీంనగర్ జిల్లా జమ్మికుంట కార్తీకేయ సోలార్ డైరెక్టర్స్ బచ్చు తిరుపతి, కంకణాల సురేందర్ రెడ్డి కృషిని గ్లోబల్ సోలార్ సంస్థ సీఈవో ఆనంద్ గురు అభినందించారు. వేలాది మంది ప్రతినిధుల సమక్షంలో హర్షధ్వనుల మధ్య సురేందర్ రెడ్డి డైమాండ్ అవార్డు అందుకున్నారు. జమ్మికుంట కార్తీకేయ సోలార్ సంస్థ జమ్మికుంట, కరీంనగర్, నిజామాబాద్ పట్టణాలలో తమ కార్యాలయాలను ప్రారంభించి 400 సోలార్ కనెక్షన్లు డొమెస్టిక్, నాన్ డొమెస్టిక్ సోలార్ కనెక్షన్లు బిగించారు. ఇప్పటికి 1100 కిలోవాట్స్ విద్యుత్ ఉత్పత్తి కావడాన్ని గ్లోబల్ సోలార్ ఎక్స్ పో సంస్థ అభినందించింది. కరీంనగర్ జిల్లాలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు జిల్లాలో ప్రముఖ వ్యాపారవేత్త బచ్చు భాస్కర్ కు కాటన్ పరిశ్రమలకు సోలార్ ప్లాంటును బిగించడం పట్ల అభినందించింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలకు అనుగుణంగా సూర్యఘర్ ముక్త్ బిజిలి యోజన పథకాన్ని మరింత తెలంగాణ రాష్ట్రంలో నలుమూలల విస్తరించాలని ప్రముఖ సోలార్ సంస్థ రాష్ట్ర సంస్థ చీఫ్ అడ్వైజర్ సతీష్ సూరీ విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాలలో భారత ప్రభుత్వం ఇస్తున్న సోలార్ యూనిట్ల సబ్సిడీని అన్ని వర్గాల ప్రజలకు మరింత ముందుకు తీసుకెళ్ళి విస్తరించాలని సీఈవో ఆనందర్ కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన కార్తీకేయ సోలార్ కు డైమాండ్ 2026 సంవత్సరానికి డైమాండ్ క్యాటగిరిలో ప్రథమ బహుమతి రావడం పట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వొడితల ప్రణవ్ బాబు, జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), పలువురు ప్రముఖ వ్యాపారులు బచ్చు వీరాలింగం, ముక్క శివ కుమార్, గర్రెపెల్లి రాజమొగిళి, ముక్క శ్రీనివాస్, అయితే యుగేంధర్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు హర్షం వ్యక్తం చేశారు.





ఘనంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మరియు కర్ణాటక రాష్ట్రాల మాజీ గవర్నర్ దివంగత కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం జమ్మికుంట మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అధ్యక్షత వహించగా, మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్, కమిషనర్ లు మాట్లాడుతూ రోశయ్య ప్రజా సేవలను, ఆయన రాజకీయ జీవితాన్ని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం రోశయ్య జయంతిని అధికారికంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించాలని నిర్ణయించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆర్థిక మంత్రిగా రోశయ్య ప్రవేశపెట్టిన బడ్జెట్లు, ప్రజా సంక్షేమానికి ఆయన చేసిన కృషి, ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన నిజాయితీ, నిరాడంబరత, పరిపాలనా దక్షత యువతకు ఆదర్శంగా నిలుస్తాయని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, కౌన్సిలర్లు చందా రాజు, దిడ్డి కోమల, ఒగ్గు రమేష్, గుర్రం కావ్య, లక్ష్మ శ్లిన్, కొలుగూరి సురేష్, పొనగంటి విష్ణు, యాట్ల సునీత అశోక్, మాచర్ల రాజు, కుతాడి తిరుపతి, మున్సిపల్ అధికారులు జేఏవో రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ (ఇన్చార్జ్) ఇల్లందుల రమేష్, టీపీబీవో దీపిక, సీనియర్ అసిస్టెంట్ ఎం శ్రీనివాస్, వార్డు అధికారులు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



యువత మారక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.....

ఏసీపీ మాధవి,సిఐ రామకృష్ణ గౌడ్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

యువత మారక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి, జమ్మికుంట సీఐ సుదగాని రామకృష్ణ గౌడ్ పిలుపునిచ్చారు. జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో శనివారం మారక ద్రవ్యాల వినియోగం, అక్రమ ఇసుక రవాణా, సీసీ కెమెరాల ఏర్పాటు పై గ్రామ ప్రజలకు యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ కి అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఎవరైనా మారకద్రవ్యాలు వినియోగించిన సరఫరా చేసిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మారకద్రవ్యాలు అమ్మిన, సరఫరా చేసిన వినియోగించిన పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.సమాచార అందించిన వారి పేరును గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఇసుక అక్రమ రవాణాకు పాల్పడవద్దని, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సీసీ కెమెరాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు తెలియజేశారు.ప్రతి ఊరిలో సీసీ కెమెరాలు పెట్టాలని అన్నారు.డ్రగ్స్ కు దూరంగా ఉంటామని యువతతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మాధవి, సిఐ రామకృష్ణ గౌడ్ ఎస్ ఐ రమేష్ పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 35 అంశాలకు ఆమోదం

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసినీ రొంటాల అధ్యక్షతన గురువారం పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రవేశపెట్టిన మొత్తం 35 అంశాలకు పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. పట్టణ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని చేపట్టిన వివిధ పనులకు సంబంధించి ఈ నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా 30 వార్డులలో మురికి కాలువలు, సిసి రోడ్లు, కల్వర్టుల నిర్మాణం కోసం



సాధారణ నిధుల నుండి వార్డుకు రూ. 2 లక్షల చొప్పున మొత్తం రూ. 60 లక్షల కేటాయింపుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. వర్షాకాలం నేపథ్యంలో వరదనీరు నిల్వకుండా చర్యలు తీసుకోవడం, గుండ్ల చెరువులో మురుగునీరు కలవకుండా రూ. 1.98 లక్షలతో ఆర్.సి.సి పైపుల కొనుగోలు, మిషన్ భగీరథ నీరు వృథా కాకుండా బాల్ వాల్స్ ఏర్పాటుకు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూ. 5 లక్షలు కేటాయించాలని నిర్ణయించారు. అలాగే 14, 24 వార్డులలోని గ్రేవ్ యార్డ్ అభివృద్ధికి రూ. 99 వేలు, 1, 12, 13, 15వ వార్డులలోని స్మశానవాటికలో బోర్ వెల్, మోటార్ పంపు సెట్, స్నానాల ఘాట్ వంటి కనీస వసతుల కల్పనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గూడూరి అంజలి, కౌన్సిలర్లు, కమిషనర్ బి. కిషన్, మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి జి. అభినవ్, సానిటరీ ఇన్స్పెక్టర్ డి. కిరణ్, టి.పి.ఎస్. శ్రీకాంత్, జూనియర్ అకౌంట్స్ అధికారి ఎస్. ఆర్తి, జూనియర్ అకౌంటెంట్ సి.హెచ్. గోపాల్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వినయ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మాజీ సిఎం రోశయ్య జయంతి వేడుకలు

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో శనివారం మాజీ సిఎం కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని రొంటాల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారు రాష్ట్రానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గూడూరి అంజలి, కౌన్సిలర్లు, కమిషనర్ బి. కిషన్, మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి జి. అభినవ్, సానిటరీ ఇన్స్పెక్టర్ డి. కిరణ్, టి.పి.ఎస్. శ్రీకాంత్, జూనియర్ అకౌంట్స్ అధికారి ఎస్. ఆర్తి, జూనియర్ అకౌంటెంట్ సి.హెచ్. గోపాల్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వినయ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సారథుల ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి
కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య వర్ధంతి,
కొణిజెటి రోశయ్య జయంతి వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

సారథుల ఆశయాలు నేటి తరానికి ఆదర్శమని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి, కొణిజెటి రోశయ్య జయంతి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి దొడ్డి కొమురయ్య, కొణిజెటి రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి అమరుడని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మగౌరవ పతాకాన్ని ఎగురవేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని, ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని, మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి,



నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారన్నారు. ఆర్థిక శాఖతో పాటు రోడ్లు భవనాలు, రవాణా, హౌసింగ్, విద్యుత్, హోమ్, వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రిగా, అనంతరం తమిళనాడు గవర్నర్ గా పనిచేశారని వివరించారు. మహనీయులను ఒక కులానికో, వర్గానికో పరిమితం చేయకుండా వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సురేష్, ఎస్సీ సంక్షేమ అధికారి ఎం. రవీందర్, మైనారిటీ సంక్షేమ అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ల పరిధుల పునర్వ్యవస్థీకరణ

రామగుండం కర్మిల్‌లోకి బసంత్‌నగర్ పోలీస్ స్టేషన్‌గోదావరిఖని వన్‌టౌన్‌లోకి జనగామ, గంగానగర్.. త్వరలో అమలు ఉత్తర్వులు

గోదావరిఖని, ప్రభాత వార్త:రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ల భౌగోళిక పరిధుల్లో మార్పులు చోటుచేసుకోనున్నాయి. పరిపాలనా సౌలభ్యం, పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ స్టేషన్ల పరిధులను పునర్వ్యవస్థీకరిస్తూ గెజిట్‌ను విడుదల చేసింది. దీంతో రామగుండం, గోదావరిఖని, పెద్దపల్లి, అంతర్గాం పోలీస్ స్టేషన్ల పరిధిలోని కొన్ని గ్రామాలు, ప్రాంతాలు కొత్త పోలీస్ స్టేషన్ల పరిధిలోకి మారనున్నాయి.గెజిట్ ప్రకారం ప్రస్తుతం గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న జనగామ గ్రామం, సమ్మక్కసారలమ్మ గద్దెలు, గోదావరి బ్రిడ్జి, గంగానగర్ ప్రాంతాలను గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి చేర్చారు. ఈ మార్పుతో ఆయా ప్రాంతాల ప్రజలు ఇకపై వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లోనే ఫిర్యాదులు నమోదు చేయాల్సి ఉంటుంది.మరో కీలక నిర్ణయంగా ప్రస్తుతం పెద్దపల్లి సర్కిల్ పరిధిలో ఉన్న బసంత్‌నగర్ పోలీస్ స్టేషన్ను రామగుండం సర్కిల్‌కు బదిలీ చేస్తూ గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలోకి తీసుకొచ్చారు. పారిశ్రామిక ప్రాంతాలు, జనసాంద్రత పెరుగుతున్న నేపథ్యంలో పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.అలాగే ప్రస్తుతం అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న లింగాపూర్, కుందన్‌పల్లి గ్రామాలను రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలోకి మార్చారు. ఈ గ్రామాలకు రామగుండంతో ఉన్న భౌగోళిక అనుసంధానం, ప్రజల రాకపోకలు, పరిపాలనా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.గెజిట్ విడుదలైన నేపథ్యంలో సంబంధిత పోలీస్ స్టేషన్ల మధ్య రికార్డుల బదిలీ, కేసుల పరిధి మార్పు, సిబ్బంది సమన్వయంపై అధికారులు చర్యలు చేపట్టనున్నారు. ఈ మార్పులకు సంబంధించిన అధికారిక అమలు ఉత్తర్వులు ఒకటి, రెండు రోజుల్లో వెలువడే అవకాశం ఉందని పోలీసు వర్గాలు వెల్లడించాయి. కొత్త సరిహద్దులు అమల్లోకి వచ్చిన తర్వాత ప్రజలు తమ ప్రాంతానికి కేటాయించిన పోలీస్ స్టేషన్‌లోనే సేవలు పొందాల్సి ఉంటుందని అధికారులు సూచిస్తున్నారు.

తహసీల్దార్‌కి ఉపాధ్యాయుల వినతిపత్రం

జూలపల్లి,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్)రాష్ట్ర పిలుపుమేరకు శనివారం జూలపల్లి మండల తహసీల్దార్ కి పెండింగ్ లో ఉన్న ఆరు డి ఏ లు వెంటనే ఇవ్వాలని,పీఆర్సి రిపోర్టు తెప్పించుకొని నూతన పీఆర్సి ఇవ్వాలని,ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలపై వినతి పత్రము అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెవేని జగన్ తో పాటు,మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి మూల శ్రీనివాస్,తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యులు లోక శ్రీనివాస్ రెడ్డి,మామిడి బుచ్చిబాబు,వెంకటరమణ, శంభోజి.రాజేష్,పిట్టల లచ్చయ్య,రాయమల్లు,బైరి సత్యనారాయణ, వీరమల్లు, అశోక్ రాజు, శ్రీకాంత్ రెడ్డి,శంకర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖనిలో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని రామగుండం నియోజకవర్గ స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు మద్దెల దినేష్, ఉపాధ్యక్షురాలు గొలివాడ చంద్రకళ, కార్యదర్శులు కొంకటి రవిగౌడ్, కంది సుజాతలు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు.పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖనిలో మహిళల భద్రత దృష్ట్యా ప్రత్యేక మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని వారు కోరగా, కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

వర్షపు నీటితో ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు

పెద్దకల్వల గ్రామ సర్పంచ్ నర్ల కనకమ్మ పోలురాజు

3వ వార్డులో జెసిబితో పైపుల ఏర్పాటు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: వర్షపు నీటితో ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని పెద్దకల్వల గ్రామ సర్పంచ్ నర్ల కనకమ్మ పోలురాజు తెలిపారు. శనివారం పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలోని 3 వ వార్డులో వర్షానికి నీరు నిలిచిన లోతట్టు ప్రాంతం నుండి వర్షపు నీటిని తొలగించడానికి జెసిబితో పైపులు వేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ నర్ల కనకమ్మ పోలురాజు మాట్లాడుతూ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. గ్రామంలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూస్తామని, ప్రజలు కూడా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పర్స లక్ష్మి శంకర్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.





టు వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి

రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. రాజేశ్వరరావు

మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్‌లో రోడ్డు సేఫ్టీ అవగాహన సదస్సు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

టు వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. రాజేశ్వరరావు అన్నారు. శనివారం గోదావరిఖని సప్తగిరి కాలనీలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్ లో రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమం జరిగింది. రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. రాజేశ్వరరావు మాట్లాడుతూ ఫోర్ వీలర్ నడిపేటప్పుడు సీట్ బెల్టు ధరించాలని, వాహనానికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని, మద్యం తాగి వాహనం నడపరాదని, ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఖచ్చితంగా పాటించాలని పిల్లలకు వివరించారు. ఈ విషయాలను పిల్లలు తమ తల్లిదండ్రులకు తప్పనిసరిగా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి. హరి శేఖర్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

పోరాటాలను ఉధృతం చేయాలి

సిపిఐ(ఎం) పెద్దపల్లి మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకు భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాటాలను ఉధృతం చేయాలని సిపిఐ(ఎం) పెద్దపల్లి మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్ అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ(ఎం) పెద్దపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో సిపిఐ(ఎం) పెద్దపల్లి మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికిన దొడ్డి కొమరయ్య త్యాగం భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరి, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రైతాంగాన్ని సంఘటితం చేసి పోరాడిన మహోన్నత యోధుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. నేడు రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వాలు ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. దొడ్డి కొమరయ్య ఆశయాలను కొనసాగిస్తూ భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ప్రజలను ఐక్యం చేసి పోరాటాలను మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు, రైతులు, కూలీలు, పేద ప్రజల సమస్యల పరిష్కారానికి సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో నిరంతర ఉద్యమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిపెల్లి రవీందర్, జిల్లాల ప్రశాంత్, మోదుంపల్లి శ్రవణ్, సూరజ్, సల్మాన్ పాల్గొన్నారు.

పెద్దాపూర్‌లో పశువైద్య శిబిరం

జూలపల్లి,ప్రభాతవార్త:జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని కురుమపల్లె లో మండల పశు వైద్యాధికారి అభిలాష్ రెడ్డి ఆధ్వర్యంలో 66 పశువులకు లంపి స్కిన్ ముద్ద చర్మవ్యాధి టీకాలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్,ఉపసర్పంచ్ కేకే యాదవ్, గోపాలమిత్ర యుగంధర్,రవి,రాజన్నల మహేందర్ రైతులు పాల్గొన్నారు.



యువత ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

రామడుగు,ప్రభాతవార్త:

దేశ ఔన్నత్యాన్ని నలు దిశల చాటి చెప్పిన యువకిశోరం స్వామి వివేకానంద అని, యువత ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించుట కొరకు సాధన చేయాలి అని రామడుగు మండల తహసిల్దార్ దాసరి రాజమల్లు పేర్కొన్నారు . జాతియ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు ఆధ్వర్యంలో శనివారం ఉదయం రామడుగు మండలం వెదిరే ఎక్స్ రోడ్ వద్ద స్వామి వివేకానంద వర్ధంతిని పురస్కరించుకొని స్వామి వివేకానంద విగ్రహానికి ప్రజాప్రతినిధులు, అధికారులు,యువకులు , ప్రజలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తహసిల్దార్ దాసరి రాజమల్లు మాట్లాడుతూ యువత సన్మార్గంలో ప్రయాణించాలని కోరారు. స్వామి వివేకానందుడు కేవలం కొన్ని సంవత్సరాలు మాత్రమే బ్రతికిన ఆయనను నేడు మనం కూడా ఆదర్శంగా తీసుకుంటున్నామంటే కారణం ఆయన యొక్క దార్శనికతనే ముఖ్య కారణమని అన్నారు. సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షులు ఉప్పుల అంజనీ ప్రసాద్, రామడుగు మండల కాంగ్రెస్



పార్టీ అధ్యక్షులు జవ్వాజీ హరీష్ లు మాట్లాడుతూ విశ్వమంతా ఆధ్యాత్మిక వివేకానంద చేరపలేని జ్ఞానపున్నందా విశ్వమంతా భారతీయ విలువల పంట వ్యక్తిత్వ వికాస ఋషి వివేకానంద పడి లేచే కెరటాన్ని ఆదర్శంగా చూడమని మందలో ఒక్కడివి కాక వందలో ఒకరివి కమ్మని అన్నారు. ప్రభుత్వం స్వామి వివేకానంద జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించే విధంగా గౌరవ ఎమ్మెల్యే దృష్టికి, మంత్రుల దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. జిల్లా యువజన సంఘాల సమితి అధ్యక్షులు, రేవెల్లి గ్రామ సర్పంచ్ బంధరపు అజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వ్యక్తిత్వం కోల్పోతే సర్వస్వం కోల్పోతామని అన్నార్థులు అనాధలు అవనిపై ఉండద్దని ఈ భూవిపై ఆకలితో కుక్క కూడా చావద్దని ఇనుప కండరాలు ఉక్కు నరాలు ఉన్న యువకులని వజ్రమంటి మనసు ఉన్న భరతమాత పుత్రులు ఈ దేశ తలరాతను మారుస్తానన్న స్వామి వివేకానంద ఆలోచనలతో నేటి యువత ముందుకు సాగాలని అన్నారు . జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి తెలంగాణకు నూతన యువజన విధానాన్ని ప్రకటించి, యువజన సంఘాల బలోపేతానికి కృషి చేస్తూ, స్వామి వివేకానంద జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శనిగరపు అంజన్ కుమార్, ఎంపీడీవో సంగీ రాజేశ్వరి, ఏపీఎం జ్యోతి, ఉప సర్పంచులు రాజిరెడ్డి, కటకం మనీష్, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ , పంచాయతీ కారోబార్ పన్యాల అశోక్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు కొడిమ్యాల రాజేశం, నేరెళ్ల మారుతి గౌడ్, యువజన సంఘాల నాయకులు కొలిపాక కమలాకర్, అలువాల శంకర్, జవ్వాజి అజయ్, కొల్లూరి అనిల్, కిరణ్ తేజ, కోలిపాక ప్రవీణ్, గడ్డం అంజయ్య, నల్ల శ్రీనివాస్, కె.కమలాకర్, కొలిపాక కార్తీక్, దాసరి శ్రీనివాస్, పాల్గొన్నారు.



బి టి రోడ్డు7 కోట్ల 13లక్షల తో అనుమతులుమంజూరు

చొప్పదండి,ప్రభాతవార్త:

మండలంలోని వెదురుగట్ట గ్రామం నుండి చాకుంట మీదుగా కరీంనగర్ రూరల్ గ్రామం ఫకీర్ పేట వరకు 7 కోట్ల 13 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అనుమతులు మంజూరు చేయించినట్టు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల రోడ్లకు మహర్దశ కలిగిందని నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి రవాణా సౌకర్యం కల్పించాలన్న సంకల్పంతో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల కరీంనగర్ జిల్లా కేంద్రానికి దూర భారం తగ్గడమే కాకుండా రైతులకు, విద్యార్థులకు, దినసరి కూలీలకు చాలా ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు మండల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

కొలిమి కుంట ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గా లక్ష్మణ్

చొప్పదండి,ప్రభాతవార్త:





చొప్పదండి మండల కేంద్రంలోని కొలిమి కుంట ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా చొక్కాల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా చీకట్ల మల్లయ్య, రేవుల సతీష్, క్యాషియర్ చొక్కాళ్ల రాజయ్య, పందిళ్ళ రాజయ్య, తిరుపతి, చీకట్ల సతీష్, చొక్కాళ్ళ అజయ్, నెల్లి రమేష్ లను సంఘం పెద్దలందరు నాయకులను ఎన్నుకున్నారు. అనంతరం చుక్క లక్ష్మణ్ మాట్లాడుతూ ముదిరాజ్ సంఘాన్ని ముందుకు తీసుకొని పోతూ, సంఘానికి నా సహాయ శక్తుల సహకరించి, అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇస్తు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు...



. రామడుగు, ప్రభాతవార్త :

జాతీయ వ్యవసాయం ప్రకృతి మిషన్ పథకం ద్వారా మండలంలోని శానాగర్ గ్రామ రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు ను గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ గునుకొండ శైలజ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ డాట్ మిషన్ సెంటర్ శాస్త్రవేత్తలు మధుకర్ ,సాయికుమార్ హాజరై మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం చేయు విధానం సేంద్రియ వ్యవసాయంపై జరిగే లాభాల గురించి రైతులకు వివరించారు. రాసాయానేరువులు, పురుగుమందులు వాడడం వల్ల భూసారం దెబ్బతిని భూమి సహజత్వాన్ని కోల్పోతుందని దీనివల్ల రాబోయే తరంలో పంటలు పండవని వివరించారు. సహజ సిద్ధంగా లభించే చెట్ల ద్వారా కషాయాలు తయారు చేసుకుని పంటలకు పిచికారి చేయాలని కోరారు. కషాయాలు తయారు చేసే విధానాలు రైతులకు వివరించారు. గ్రామంలో ఉత్సాహం గల రైతులు జాతీయ పకృతి మిషన్ పద్ధతులు పాటిస్తూ వ్యవసాయం చేయడానికి శాస్త్రవేత్తలు అధికారులు పలు సూచనలు సలహాలు ఇవ్వనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ,ఎం ప్రభావతి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి అర్చన, మాజీ సర్పంచ్ లు సైన్ల నర్సింగం గునుకొండ అశోక్ కుమార్, ఉప సర్పంచ్ చిరుత అంజయ్య పంచాయతీ కార్యదర్శి పున్న మధుసూదన్, కృషిసఖి పోలు మల్లీశ్వరి, రైతులు ఎడ్ల మోహన్, మినుకుల తిరుపతి, చిరుత ఎల్లయ్య, మాడిశెట్టి అనిల్, పార్లపల్లి శంకర్ ,చిరుత రమేష్, కొత్త అనిల్, సైన్ల రామచంద్రం, మినుకులవెంకటేష్ ,కొత్త నరేష్, తమ్ముడి అరుణ్, మోడీ వెంకటేష్ ,పార్లపల్లి లచ్చయ్య, పర్లపెళ్లి రామకృష్ణ ముధం రవీందర్ పోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

చౌకదరల దుకాణం ప్రారంభం...

రామడుగు, ప్రభాతవార్త :



మండలంలోని గోలిరామయ్య పల్లె గ్రామం లో నూతనంగా ఏర్పాటు చేసిన చౌక్ ధరల దుకాణం ను మండల తహసీల్దార్ దాసరి రాజమల్లు శనివారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ననుగొండ అంజలి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్, రేషన్ డీలర్ శంకర్ సర్పంచుల గౌరవ అధ్యక్షులు ఉప్పని అంజని ప్రసాద్,ఉప సర్పంచ్ వేల్పుల అరుణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం,అంజయ్య శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ తదితరులు పాల్గొన్నారు

ఓబులాపూర్ లో రక్షణ లేని విద్యుత్ తీగలతో గొర్రె మృతి

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలం ఓబులాపూర్ లక్ష్మి రాముడి కుంట వెళ్లేదారిలో ఎటువంటి రక్షణ లేని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్(ఎస్ ఎస్ 29) వద్ద శనివారం గుగ్గిళ్ళ తిరుపతి కి చెందిన గొర్రె విద్యుత్ తీగలకు విద్యుత్ షాక్ రావడం వల్ల మృతి చెందింది, ఈ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఎటువంటి రక్షణ కంచే ఏర్పాటు చేయనందున విద్యుత్ నియంత్రిక ఎర్తింగ్ వైర్లు వర్షానికి తడిసి విద్యుత్ షాక్ వచ్చినట్లు తెలుస్తోంది, ఈ సంఘటన వల్ల సుమారు రూ, 15 వేల విలువ గల తమ పెంపుడు గొర్రె మృతి చెందిందని, అధికారులు నష్టపరిహారం మంజూరు చేయాలని గుగ్గిళ్ళ తిరుపతి కోరారు, ఇదిలా ఉండగా, ఈ ట్రాన్స్ఫార్మర్ వెళ్లేదారిలో మనుషులు వెళితే ఘోర దుర్ఘటన జరిగేదనీ, వర్షాకాలం వల్ల విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు,

కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ ఎస్పీ



మల్యాల/ ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు లోని శ్రీ ఆంజనేయ స్వామి వారిని శనివారం కరీంనగర్ రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బసవ రెడ్డి దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారి సన్నిధిలో అర్చకులు ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం ఎస్పీ బసవ రెడ్డికి ఆలయ ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి ఆశీర్వదించి స్వామి వారి శేష వస్త్రం అందించారు, కార్యక్రమంలో మల్యాల ఎస్ఐ సందీప్ ,ఆలయ పర్యవేక్షకులు సునీల్ చంద్రశేఖర్ టెంపుల్ ఇన్స్పెక్టర్ అశోక్ పాల్గొన్నారు

నేడు రెండు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల/ ప్రభాతవార్త

మండలంలోని పోతారం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని పోతారం,రాజారం గ్రామాల్లో ఆదివారం మధ్యాహ్నం 1 నుండి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలివేయనున్నట్లు రామన్నపేట ఉప కేంద్రం విద్యుత్ ఆస్టెంట్ ఇంజనీర్ అకునూరి శ్రీనివాస్ తెలిపారు, జ్యోతీ రావు పూలే స్కూల్ కు విద్యుత్ సరఫరా చేయుటకు గాను నూతన విద్యుత్ స్తంభాలు వేయడం పనులు చేపడుతున్నందున విద్యుత్ సరఫరా లో అంతరయం కలుగుతున్నందున వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు,

రోశయ్య సేవలు మరువలేనివి

చొప్పదండి,ప్రభాతవార్త:

మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు సమక్షంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి వడ్లూరి సరితశ్రీనివాస్, 5వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి అనూష శ్యాంసుందర్, 10వ వార్డు కౌన్సిలర్ గుర్రం సుజిత్ రెడ్డి, 7వ వార్డ్ కౌన్సిలర్ కొత్త సుమలత గంగా రెడ్డి, మున్సిపల్. కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నరసింహారెడ్డి కి నివాళులు

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి నియోజక వర్గంలోని అర్నకొండ గ్రామానికి చెందిన బొబ్బల కోటిరెడ్డి తండ్రి స్వర్గీయ బొబ్బల నరసింహారెడ్డి దశదిన కర్మ సందర్భంగా శనివారం నివాసానికి వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు జోగినిపల్లి సంతోష్ కుమార్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ స్వర్గీయ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొబ్బల కోటిరెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని, భగవంతుడు ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ వారికి ఓదార్పునిచ్చారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గంలోని స్థానిక బిఆర్ఎస్ నేతలు వినయ్, బండారి అజయ్, కరభుజ తిరుపతి, అక్కెనపెల్లి కర్ణాకార్ బత్తిని కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్ లైన్ ఆటలకు బానిసై....

మహిళ కిడ్నాప్ దోపిడి

సాంకేతిక ఆధారాలతో ఛేదించిన పోలీసులు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

ఆన్లైన్ ఆటలకు బానిసగా మారి అప్పులపాలై వాటి నుంచి బయటపడేందుకు కిడ్నాప్ దోపిడీ హత్యాయత్నానికి పాల్పడిన నిందితుని కమిషనర్ అండ్ పోలీసులు అరెస్టు చేశారు. పట్టుబడిన నిందితుడిని కమిషనర్ రెడ్డి కేంద్రంలో మీడియా ముందు హాజరు పరిచే సిపి గౌస్ ఆలం వివరాలు వెల్లడించారు. ఈనెల 1న టవర్ సర్కిల్ లేబర్ ప్రాంతంలో కూలి పని కోసం ఉన్న గంగాధర లక్ష్మి 55 అనే మహిళ అదృశ్యమైన ఘటనపై ఆమె కుమారులు త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే మరుసటి రోజు ఉదయం నుస్తులాపూర్ సమీపంలో ఓ వ్యవసాయ బావిలో మహిళ అరుపులు విని రైతులు పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఆమెను కాపాడి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధితురాలు లక్ష్మీగా గుర్తించిన పోలీసులు ఆమె నుండి వివరాలు సేకరించగా ప్రాథమిక సమాచారం లభ్యమయింది. బాధితురాలు ఇచ్చిన సమాచారంతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కిడ్నాప్ దోపిడీ, హత్యాయత్నం కేసులు నమోదు చేసి నిందితుల కోసం వేట మొదలుపెట్టారు. ఈ క్రమంలో కొన్ని సాంకేతిక ఆధారాలు లభించడంతో దాని ఆధారంగా దర్యాప్తు చేయగా గొల్లపల్లి గ్రామానికి చెందిన దమ్మ దినేష్



రెడ్డి (21) నిందితుడిగా గుర్తించారు. దినేష్ గాంబ్లింగ్, ఆన్లైన్ గేమ్ లకు బానిసై 4 లక్షలు నష్టపోయాడు. వాటిని తీర్చేందుకు లోన్ యాప్ ల ద్వారా అప్పులు తీసుకొని వాటిని కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. ఈ క్రమంలో డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో పక్కా పథకం ప్రకారం రెక్కి నిర్వహించి లేబర్ అడ్డా నుండి లక్ష్మి ని పని ఉందని చెప్పి తీసుకువెళ్లి ఆమె వద్ద ఉన్న బంగారు వెండి ఆభరణాలు దోచుకొని బావిలో తోసేసాడు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా పారిపోగా సాంకేతిక ఆధారాల తో నిందితున్ని గుర్తించిన పోలీసులు శనివారం మార్కెట్ సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి రెండు మొబైల్ ఫోన్లు నేరానికి వినియోగించిన మోటార్ సైకిల్ 500 నగదు వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితుడు దినేష్ రెడ్డి పై కిడ్నాప్ దోపిడీ హత్యాయత్నం కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలిస్తామని సిపి తెలిపారు. నిందితున్ని పట్టుకోవడంలో శ్రమించిన ఇన్స్పెక్టర్లు రామచంద్రరావు, తిరుమల్ ఎస్సైలు సుమన్, చేరాలు, భాస్కర్ సిబ్బందిని సిపి అభినందించారు.

జెడ్పీటీసీ నుంచి సీఎం వరకు.....20 ఏళ్ల బంధం

వందేళ్ల అనుబంధం ..

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



ఒక సాధారణ కుటుంబం నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టి, గ్రామీణ స్థాయి ప్రజాప్రతినిధిగా ప్రారంభమైన ప్రయాణాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి స్థాయికి తీసుకెళ్లిన నాయకుడు రేవంత్ రెడ్డి. ప్రజా సమస్యలపై పోరాటం, నిరంతర కృషి, ప్రజలతో మమేకం కావడం ద్వారా ఆయన రాజకీయ జీవితంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. ఎన్నికైన ప్రజాప్రతినిధిగా జూలై 4, 2026తో ఆయన 20 ఏళ్ల ప్రజా జీవితాన్ని పూర్తి చేసుకున్నారు.రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం 2006 జూలై 4న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ జెడ్పీటీసీ సభ్యుడిగా ఎన్నిక కావడంతో ప్రారంభమైంది. అనంతరం ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ, తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలు, రైతులు, నిరుద్యోగులు, విద్యార్థుల తరఫున పోరాటాలు చేస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుకున్నారు.తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన రేవంత్ రెడ్డి, 2023 డిసెంబర్ 7న తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రజా పాలన, సంక్షేమ పథకాల అమలు, మహిళా సాధికారత, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ తన పరిపాలనను కొనసాగిస్తున్నారు.20 ఏళ్ల ప్రజా జీవితాన్ని పురస్కరించుకొని తన రాజకీయ జన్మభూమిగా భావించే మిడ్జిల్‌లో కృతజ్ఞత సభ నిర్వహించి, తన ఎదుగుదలకు కారణమైన ప్రజలు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. "తెలంగాణ పునర్నిర్మాణంలో ఒక సాధారణ కార్యకర్తగా, కార్మికుడిగా పనిచేస్తూనే ఉంటాను" అని ఆయన పేర్కొన్నారు.ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 20 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానాన్ని గుర్తు చేసుకుంటూ, ముడపల్లి ఇంటిగ్రేటెడ్ స్కూల్ భూమి పూజ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి ప్రజా నాయకుడిగా ఎదిగి, జెడ్పీటీసీ సభ్యుడిగా ప్రారంభమైన ప్రయాణాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి తీసుకెళ్లిన రేవంత్ రెడ్డి రాజకీయ జీవితం ఎంతోమందికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు.ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల అండతో రెండు దశాబ్దాల ప్రజా సేవ పూర్తి చేసుకున్న రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ముడపల్లి గ్రామ అభివృద్ధికి విద్యే ప్రధాన బలమని పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం ద్వారా గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని, ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసే నాయకత్వమే రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు.జెడ్పీటీసీ సభ్యుడిగా ప్రారంభమైన ఈ ప్రస్థానం, ముఖ్యమంత్రి స్థాయికి చేరుకోవడం ద్వారా రేవంత్ రెడ్డి రాజకీయ జీవితంలో 20 ఏళ్ల మైలురాయిగా నిలిచి, యువ నాయకులకు స్ఫూర్తిదాయకమైన రాజకీయ ప్రయాణంగా నిలుస్తోంది.

సీఎం సహాయ నిధి ఎల్ఓసి పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం అర్బన్ మోతే గ్రామానికి చెందిన కడరి దేవయ్య గత కొంతకాలంగా నరాల సంబంధిత తీవ్ర సమస్యతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన తక్షణమే స్పందించారు. బాధితుడి ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 75 వేల రూపాయల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరు చేయించారు. శనివారం మంజూరైన ఎల్ఓసి పత్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లబ్ధిదారునికి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,అర్హులైన ప్రతి ఒక్కరికీ వైద్య సహాయం అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ నాయకులు,మోతే గ్రామ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు. తమకు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందజేసినందుకు లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ నేతలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా జగిత్యాల పట్టణంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు.పట్టణంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి జగిత్యాల జిల్లా తొలి జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డితో కలిసి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణ సమాజానికి దొడ్డి కొమురయ్య చేసిన త్యాగాలు, ఆయన పోరాట పటిమ ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు దయాళ మల్లారెడ్డి,పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అయిల్నేని వెంకటేశ్వర్ రావు, కౌన్సిలర్లు అవారి శివ, కేసరి బాబు, కోరుగంటి రాము, తోట హరీష్,ముఖ్య నాయకులు ములసపు రాజన్న,కుసరి మల్లయ్య,చింత గంగాధర్, మధుకర్, భగవాన్, మహేష్, గంగారెడ్డి, సుధాకర్, సత్యనారాయణ రావు, సుధీర్, గంగారెడ్డి, సంతోష్, మల్లేశం, రంజిత్, గంగ మల్లయ్య, పోచళ్ళు,రాజేందర్,అనిల్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.





కొనసాగుతున్న ఓటరు జాబితా

ప్రత్యేక సమగ్ర సవరణ

రుద్రంగి ప్రభాత వార్త:



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ పక్రియ మండలంలో శనివారం కొనసాగుతుంది. ఇప్పటికే బీఎల్ఓలు ప్రతి ఇంటికి వెళ్లిఎన్యూమరేషన్ ఫామ్లు అందించారు. ఓటర్లు ఆ ఫామ్లు నింపాక మళ్లీ తీసుకుంటున్నారు. ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులు, చిరునామ సవరవంటి అంశాల్లో ఇంటింటికి వెళ్లి శనివారం ఓటర్లకు అవగాహన కల్పించడం జరిగిందని బీఎల్ఓలు తెలిపారు. ఈ సందర్భంగా బీఎల్ ఓలు మాట్లాడుతూఎన్యూమరేషన్ ఫామ్ నింపడంలో ఓటర్లకు ఎమైన సమస్యలు ఉంటే ఫోన్ ద్వారా, నేరుగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎన్యూమరేషన్ ఫామ్‌నింపే సమయంలో ఓటర్లు సరైన వివరాలు అందించాలన్నారు. ఓటర్లు అందించిన వివరాలను క్షుణంగా పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేస్తున్నామన్నారు.ఇక్కడ బీఎల్ఓలు కొమురె మంజుల, గడప జ్యోతి, ఓటర్లు ఉన్నారు.

రాజన్న ఆలయ అభివృద్ధికి

ప్రవాస భారతీయుని విరాళం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి, విస్తరణ పనుల కోసం అమెరికాలో స్థిరపడిన వరంగల్‌కు చెందిన జాట్లింగ్ కిరణ్ కుమార్ లక్ష్మి లావణ్య దంపతులు రూ.1.41లక్షల విరాళాన్ని నగదుగా అందజేశారు. శనివారం ఆలయానికి చేరుకున్న దంపతులు రాజన్నను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రొటోకాల్ కార్యాలయంలో కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికి ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దంపతులకు స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి, వేద ఆశీర్వచనం అందించి, లడ్డూ ప్రసాదాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రొటోకాల్ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కలిసికట్టుగా అభివృద్ధిపై దృష్టి సారిద్దాం

సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు

రామగిరి ప్రభాతవార్త గ్రామాభివృద్ధిలో కలిసికట్టుగా పని చేద్దామని సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. గ్రామ అభివృద్ధికి సంబంధించి వివిధ అంశాలపై చర్చించారు. వర్షాకాలంలో పారిశుధ్యం పై దృష్టి సారించాలని ఆమె కోరారు. అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గ్రామంలో వివిధ వాడలో ఉన్న సమస్యలు తీర్చడానికి నిర్ణయించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ భద్రపు ప్రవళిక ప్రశాంత్ పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్ వార్డు సభ్యులు కేక్కేర్ల ఉషా అశోక్, కలవేన రవి, కండే లక్ష్మీ గట్టయ్య, ఖండే సాహితీ పోచం,బత్తుల రాజమని రమేష్,జుట్టు యశోద పాల్గొన్నారు

అందరిని ఆకట్టుకుంటున్న కన్నాల అంగన్వాడీ కేంద్రం

చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న టీచర్

విద్యార్థుల సంఖ్య పెంపు కోసం కృషి

మంథనిరూరల్ ప్రభాత వార్త :





అంగన్వాడి పాఠశాలకు వచ్చే చిన్నారులకు ఆటపాటలతో పాటు విద్యాబుద్ధులు నేర్పిస్తూ వారికి కావలసిన పౌష్టికాహారం అందిస్తు అందరికి ఆదర్శంగా ఉండే విధంగా మండలంలోని కన్నాల గ్రామ అంగన్వాడి పాఠశాల నిలుస్తుంది. కన్నాల గ్రామంలోని అంగన్వాడి పాఠశాల భవనం లో రెండు సెంటర్లను ఒకే భవనంలో నిర్వహిస్తున్నారు. ఒక పాఠశాలకు అంగన్వాడి టీచర్ మరో పాఠశాలకు ఆయా మాత్రమే ఉన్నారు. గ్రామంలోని చిన్నారులను సమీకరిస్తూ పాఠశాలను నిర్వహిస్తున్నారు. పాఠశాల ప్రాంగణం పరిశుభ్రతతో పాటు ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాల వచ్చే చిన్నారులతో అంగన్వాడీ టీచర్ ఎస్.భాగ్యలక్ష్మి మ తనదైన శైలిలో చిన్నారులతో మమేకమై ఆటపాటలతో పాటు కథలు చెబుతూ వారిని ఆకట్టుకుంటుంది. ఇంటిని మరిపించే విధంగా చిన్నారులతో ఆటపాటల తో పాటు అంగన్వాడి కేంద్రంలోని చిన్నారుల తెలివిని పెంపొందించే విధంగా ఆటవస్తులతో వారికి చదువును నేర్పిస్తున్నారు. పాఠశాలకు వచ్చే చిన్నారులకు ప్రతిరోజు ఉదయం కోడిగుడ్డును అల్పాహారంగా అందిస్తున్నారు. అదేవిధంగా వారానికి ఒక రోజు ఎగ్ బిర్యానీ తో పాటు ఆకుకూరలు, పప్పు మొదలైన వాటితో చిన్నారులతో పాటు గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. అదేవిధంగా 6 నెలల నుండి మూడు సంవత్సరాల చిన్నారులకు వారికోసం ఇంటి వద్దకే పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఈ అంగన్వాడి భవనంలో రెండు సెంటర్లు నడుస్తున్నాయని దానిలో ఒక సెంటర్లో ఆయా సునీత నిర్వహిస్తుందని మరో సెంటర్ తాను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలి పారు. రెండు అంగన్వాడి సెంటర్లలో కలిపి 9 మంది చిన్నారులు ఉండగా ముగ్గురు గర్భిణీలు 12 మంది టీ హెచ్ ఆర్ ఉన్నారని ఆమె తెలిపారు. విద్యార్థులకు గర్భిణీలకు ఇతర లబ్ధిదారులకు అందించే పౌష్టికాహారం వివరాలను ఎప్పటికప్పుడు తాము ఆన్లైన్ ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఆమె తెలిపారు. అంగన్వాడి పాఠశాలకు విద్యార్థుల సంఖ్యను పెంచడానికి తాము తీవ్రంగా కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామంలో చిన్నారులను పాఠశాలకు తీసుకువచ్చే విధంగా వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు అన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాన్ని చిన్నారులకు అనుగుణంగా ఉండే విధంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. పాఠశాల నిర్వహణ కోసం గ్రామ ప్రజల సహాయ సహకారాలు తమకు ఉన్నాయని, ఇటీవల కొన్ని ఇబ్బందులు ఏర్పడిన అవి సర్దుకునే విధంగా తాము పాఠశాల నిర్వహణ కోసం ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడి పాఠశాలల నిర్వహణ కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తుందని గ్రామ ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకునే విధంగా ముందుకు రావాలని ఆమె కోరారు. తమ పాఠశాల నిర్వహణలో అధికారుల సైతం పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్నారని ఆమె తెలిపారు.

12వ వేజ్ బోర్డు కమిటీ నిర్వాహణకు నోటిఫికేషన్ తక్షణమే జారీ చేయాలి

సింగరేణికి సంస్థకు రావలసిన విద్యుత్తు బొగ్గు బకాయిలు,

రూ. 56వేల కోట్లు తక్షణమే చెల్లించుటకు చర్యలు తీసుకోవాలి

బిఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య

రామగిరి ప్రభాతవార్త



దేశవ్యాప్త బొగ్గు గని కార్మికుల 12వ వేజ్ బోర్డు కమిటీ నిర్వాహనకు నోటిఫికేషన్ తక్షణమే జారీ చేయాలని, సింగరేణి సంస్థలు రావాల్సిన విద్యుత్ బకాయిలు 56వేల కోట్ల రూపాయలు తక్షణమే చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని బిఎమ్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య అన్నారు. శనివారం రామగుండం ఆర్ జి త్రీ ఓసిపి టు లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ యూనియన్ తరపున కార్మికులకు నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్రాజెక్ట్ మేనేజర్ భరత్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య మాట్లాడుతు కోల్ ఇండియా యాజమాన్యం, సింగరేణి యాజమాన్యం నిరక్ష్య ధోరణితో వ్యవహరిస్తూ వేజ్ బోర్డ్ 12వ కమిటీ నోటిఫికేషన్ జారీ చేయడానికి జాప్యం చేస్తున్నందుకు నిరసనగా దేశవ్యాప్త బొగ్గు గనులపై ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని బి.ఎం.ఎస్ నిర్ణయం మేరకు సింగరేణిలో నల్ల బ్యాడ్జీలు ధరిస్తూ వినతి పత్రాలు అందజేస్తూ నిరసన కార్యక్రమాలు చేస్తున్న కార్యక్రమాలలో అధిక సంఖ్యలో పాల్గొంటూ మద్దతు మద్దతు నిలుస్తున్నారని ఇప్పటికైనా యాజమాన్యాలు నోటిఫికేషన్ జారీ చేయుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సంస్థలు ట్రాన్స్ కో మరియు జెన్కోలు సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన విద్యుత్ బొగ్గు బకాయిలు సుమారు రూ.56వేల కోట్లు తక్షణమే చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని బకాయిల ప్రభావం సంస్థ ఆర్థిక పరిస్థితిపై తీవ్రంగా పడటమే కాకుండా, భవిష్యత్ ఉత్పత్తి లక్ష్యాలు, ఆధునికీకరణ కార్యక్రమాలు మరియు కార్మికుల ఉద్యోగ భద్రతపై కూడా ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని అన్నారు.బొగ్గు గనులలో భారీ యంత్రాల పరికరాల కొనుగోలు, వినియోగిస్తున్న యంత్రాలు, పరికరాల మరమ్మతులు, ఆధునిక సాంకేతిక పరికరాల కొనుగోలు వంటి కీలక కార్యక్రమాలు నిధుల కొరత కారణంగా ప్రభావిమవుతున్నాయని పేర్కొన్నారు. ఏరియా ఉపాధ్యక్షుడు రౌతు రమేష్ పటేల్ అధ్యక్షతన మంథ్రి సంతోష్ పిట్ కార్యదర్శి నిర్వహణలో జరిగిన సమావేశంలో గట్టు శ్రీనివాస్ ఆర్ జి టు ఉపాధ్యక్షులు, గోగుల విద్యాసాగర్ జాయింట్ సెక్రెటరీ, మాదేశి శేఖర్, ఎండి.జానీ మియా, అత్తే సత్తయ్య,పానుగంటి సురేందర్,కాశెట్టి నాగేష్ మరియు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలపై సత్వరం నిధులు మంజూరు చేయాలి

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం

ముత్తారం మండల అధ్యక్షులు ముదుగంటి సతీష్ రెడ్డి

ముత్తారం, ప్రభాతవార్త:

ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలపై సత్వరం నిధులు మంజూరు చేయాలి అని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ముత్తారం మండల అధ్యక్షులు ముదుగంటి సతీష్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ముత్తారం తహశీల్దార్‌కు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్సి అమలు, పెండింగ్ డీఏల ప్రకటన, ఈ కుబేర్ లో పేరుకుపోయిన బిల్లులకు, పెన్షనర్లకు అన్ని రకాల పెండింగ్ బిల్లులకు నిధుల మంజూరు చేయాలన్నారు. ట !!పి ఎస్ రద్దు, కేజీబీవీ, మోడల్, గురుకుల ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల సత్వర పరిష్కారంతో పాటు పాఠశాలల్లో మౌలిక వసతుల కొరకు సత్వరమే గ్రాంట్ల మంజూరు వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గంధం రమేష్, జిల్లా అధ్యక్షుడు ముస్కుల సునీల్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు రాపెల్లి రాజేశ్వర్ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు విజయ్ కుమార్, మండల గౌరవ అధ్యక్షులు నర్సింహారెడ్డి, మండల కోశాధికారి రమేష్ రెడ్డి, ఉపాధ్యాయులు బాలరాజు, విజయ్ కుమార్, కమలాకర్, సంపత్, సమ్మయ్య పాల్గొన్నారు.



మంథని వార్త



మార్పు అంటే అధికారులను రోడ్డు మీదకు తేవడమేనా...

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

రామగిరి ప్రభాతవార్త ఆనాడు మార్పు అనే పదంతోని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ఎలాంటి మార్పు రాలేదని, బయట కనబడని అధికారులను సైతం రోడ్డు మీదకు తీసుకువచ్చిన మార్పు స్పష్టంగా కన్పిస్తోందని, ఇది కాంగ్రెస్ పార్టీకే చెల్లుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. రామగిరి మండలం సెంటనరీకాలనీ లో సింగరేణి ఆర్జీ 3 జీఎం కార్యాలయం వద్ద అధికారుల సమస్యల త్వరిత పరిష్కారం కోసం ఆరు రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష చేస్తున్న సింగరేణి అధికారుల రిలే నిరాహారదీక్షా శిబిరాన్ని టీబీజీకేస్ ఏరియా ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీబీజకేఎస్ నాయకుడు మిర్యాల రాజిరెడ్డితో కలిసి ఆయన సందర్శించి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏనాడు దేశం బాగోగుల గురించి, ఎలా ముందుకు తీసుకెళ్లాలని ఆలోచన చేయలేదని, ప్రస్తుతం రాష్ట్రంలో పరిపాలన ఎటు వెళ్తుందో తెలియని పరిస్థితి ఉందని, దశ దిశ లేకుండా పోతుందని ఆయన వాపోయారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల బాగోగుల గురించి తప్ప ఈనాటికి ఏ వర్గానికి మేలు చేయలేదన్నారు. ఆనాడు మేధావులుగా చెప్పుకునే కొంతమంది మాటలు నమ్మి మోసపోయామని అన్నారు. సింగరేణి సంస్థపై ఉన్న ప్రేమతో అనేక అవకాశాలు వచ్చిన తమ తాత, తండ్రి చేసినట్లుగానే సంస్థలో పనిచేస్తున్నామని అనేక మంది చెప్తున్నారని, సింగరేణి సంస్థ బాగుంటే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని బావిస్తే కాంగ్రెస్ పార్టీకి కమీషన్‌లపై ఉన్న శ్రద్ధ కార్మికులపై లేదని ఇప్పటికే మాజీ మంత్రి హరీష్‌రావు చెప్పారని అన్నారు. కేవలం ఇరువై ముప్పై వేల వేతనం పెంచడంలో సంస్థకు నష్టం ఉండదని, కార్మికులు, అధికారులు రిటైర్డ్ అయ్యే సమయానికి ఆ డబ్బులే లెక్క చేసుకుంటారని, ఆఖరున వచ్చే డబ్బులే తమ భవిష్యత్‌కు ఆసరా అని అనుకుంటారని ఆయన వివరించారు. కష్టపడి రక్తాన్ని చిందించి దేశానికి వెలుగులు అందించే సింగరేణిలో పనిచేసే ప్రతి ఒక్కరి గురించి ఆలోచన చేయాలని, ఎంతో మంది అధికారులు సైతం పని చేస్తూ చనిపోయిన సంఘటనలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. కోల్ ఇండియాలో ఒక న్యాయం తెలంగాణ సింగరేణిలో ఒక న్యాయమా అని మా పీఆర్సీని మాకు కావాలే మా జీతాలు పెంచాలని డిమాండ్ చేయడం సరైందేనని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరువేల కోట్లు పక్కన పెట్టినమని గొప్పలు చెప్తుందని, కానీ అధికారుల లెక్కల ప్రకారం కేవలం రెండువందల యాభై కోట్లు మాత్రమే అవసరమవుతాయని, కానీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూమన్నారు. సింగరేణి మంత్రిగా ఉన్న భట్టి విక్రమార్క సమయం ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు కూడా స్పందించకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కేవలం కాంగ్రెస్ పార్టీ వాళ్లు మాత్రమే సంతోషంగా ఉన్నారని, రైతులు, విద్యార్థులు, మహిళలు, ఏ రంగం కూడా సంతోషంగా లేరన్నారు. అందుకే ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదే పదే చెప్పారని, ఓటు అనే గొప్ప అవకాశాన్ని ఎవరి కోసమో వేయవద్దని చెప్పినా కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మి మోసం పోయారని ఆన్నారు. టీబీజీకేస్ సెంట్రల్ కమిటీ నాయకులు పింగిల్ సంపత్ రెడ్డి, దేవ శ్రీనివాస్ , కేశవరావు, పొన్నం సదయ్య, శ్రీకాంత్ రావు, బ్రాంచ్ సెక్రటరీ జనరల్ గండి శ్రీనివాస్ గౌడ్, దాసరి మల్లేష్, ఎండి షరీఫ్, ఫిట్ సెక్రటరీలు పూర్ణాకర్ ,వివి గౌడ్, వీరగోని సంతోష్ గౌడ్, వెంకటేశం, బర్ల సుధాకర్ స్వామి, బిఆర్ఎస్ నాయకులు పూదరి సత్యనారాయణ గౌడ్, మేదరవేణి కుమార్ యాదవ్, శంకేసి రవీందర్, గాజుల ప్రసాద్, విజ్జగిరి భూమయ్య, కావర బోయిన భాస్కర్, రోడ్డ శ్రీనివాస్, దామర శ్రీనివాస్, సల్పాల సదానందం, బొంకూరు పోషం, రేండ్ల కుమార్, పిడుగు సురేష్ ,రాఘవరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



33 కేవీ విద్యుత్ లైన్ తొలగింపునకు శ్రీకారం

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు గ్రామస్తుల కృతజ్ఞతలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని గృహాలపై నుంచి వెళుతున్న 33 కేవీ విద్యుత్ లైన్‌ను తొలగించి ప్రధాన రహదారి వెంట ఏర్పాటు చేసే పనులకు విద్యుత్ సిబ్బంది శనివారం శ్రీకారం చుట్టారు. స్థానిక సర్పంచ్, విద్యుత్ శాఖ అధికారులు మేన్ రోడ్ వెంట వేసేందుకు పరిశీలించిన అనంతరం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. మండల కేంద్రంలో ఎన్నో ఏళ్లుగా గృహాలపై నుంచి వెళుతున్న 33 కేవీ విద్యుత్ లైన్ ప్రజలకు ప్రమాదకరంగా మారడంతో, దానిని తొలగించి మెయిన్ రోడ్డు వెంట కొత్త లైన్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ చూపారు. ఇందుకోసం రూ.65 లక్షలు మంజూరు చేయించడంతో ఈ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, విద్యుత్ లైన్ మార్పుతో ప్రజల



ప్రాణ, ఆస్తి భద్రతకు మేలు జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల నీరజసతీష్ రెడ్డి, ఏడీఈ వరుణ్ కుమార్, ఏఈ కొక్కు రాకేష్ కుమార్, ఉపసర్పంచ్ గురజాల బుచ్చిరెడ్డి, వార్డు సభ్యురాలు ముస్కు రవళికశ్రీపాల్ రెడ్డి, ఇతర వార్డు సభ్యులు, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామస్తులు గంగాధర నరేష్, కాల్వ మధు, చెవులమద్ది మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ గృహం..పేదలకు వరం

రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త.

నిరుపేదలకు సొంతిల్లు కల నెరవేర్చాలని ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందిరమ్మ గృహం, పేదలకు వరం లాంటిదని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలం కోస్నూరు పల్లె గ్రామంలో ఎన్నం సుజాత మల్లారెడ్డి దంపతులు నూతనంగా ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు నిర్మించుకోగా, నూతన గృహాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులైన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి



ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుముల లక్ష్మణ్, వేముల రాజేష్, మధుకర్ రెడ్డి తదితరులు

హనుమంతునిపేట పాఠశాలకు వెంటనే నూతన భవనం నిర్మించాలి

జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్

పెద్దపల్లి, ప్రభాతవార్త:





హనుమంతునిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు వెంటనే నూతన భవనాన్ని నిర్మించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ డిమాండ్ చేసింది. శనివారం పెద్దపల్లి జిల్లా హనుమంతునిపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను భారత విద్యార్థి ఫెడరేషన్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా పాఠశాల దుస్థితిని పరిశీలించిన అనంతరం జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ హనుమంతునిపేట పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత వర్షాకాలంలో ఎడతెరపి లేకుండా వర్షాలు కురిస్తే ఈ భవనం ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. తరగతి గదుల్లో పాములు, తేళ్లు, ఇతర క్రిమికీటకాలు సంచరిస్తున్నాయని, కూర్చునేందుకు సరైన స్థలం లేకపోవడంతో విద్యార్థులు చెట్ల కింద కూర్చొని చదువుకోవాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. మోలిక సదుపాయాల లేమితో విద్యార్థులు తీవ్ర భయాందోళనల మధ్య కాలం వెళ్లదీస్తున్నారని పేర్కొన్నారు. ఈ పాఠశాల నూతన భవన నిర్మాణానికి ఇప్పటికే నిధులు మంజూరు అయినప్పటికీ, సంబంధిత విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వం తీవ్ర నిరక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. పెద్దపల్లి జిల్లా విద్యాశాఖాధికారి, మండల విద్యాశాఖాధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితమైపోయి, క్షేత్రస్థాయిలో విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అధికారులు ఏసీ గదుల నుండి బయటకు వచ్చి పాఠశాలలను ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి హనుమంతునిపేట పాఠశాలకు నూతన భవనం నిర్మించి, సురక్షితమైన విద్యా వాతావరణాన్ని కల్పించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారత విద్యార్థి ఫెడరేషన్ నాయకులు గోపాల్ వర్మ, ప్రమోద్ కుమార్, నరేష్, సాయి చరణ్ పాల్గొన్నారు.

సమస్యల్ని పరిష్కరించాలంటూ ఉపాధ్యాయుల వినతి

ధర్మపురి, ప్రభాతవార్త ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల్ని పరిష్కరించాలంటూ కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాస్ కు శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తపస్ బాధ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం పిఆర్సి రిపోర్టును తెప్పించి 51!! ఫిట్మెంట్ ను ప్రకటించాలని అలాగే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బకాయి పడ్డ ఆర్ డి ఏ లను వెంటనే ప్రకటించాలని, మోడల్ స్కూల్ ఉద్యోగులకు 010 ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంగం బాధ్యులు శ్రీనివాసరావు, బండి మహేష్, కాసెట్టి రమేష్, బుగ్గారపు హరీష్, కాశెట్టి వెంకటరమణ, గొల్లపల్లి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన భారత సురక్ష సమితి శ్రేణులు

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు ఆధ్వర్యంలో వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాయకులు చిట్ల గంగాధర్ మాట్లాడుతూ, స్వామి వివేకానంద యువతకు గొప్ప స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. ఆయన చూపిన దేశభక్తి, సేవా భావం, నైతిక విలువలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. నేటి యువత వివేకానందుడి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు, మున్సిపల్ కౌన్సిలర్ అరవ లక్ష్మి, ఆర్ఎస్ఎస్ నాయకులు జింక రామాంజనేయులు, సింగం గంగాధర్, చీట్ల గంగాధర్, వేముల పోచామల్లు, నాయిని సంజీవ్ రావు, వేముల దేవరాజం, వొరుగంటి ప్రభాకర్ రావు, గండ్ర ప్రవీణ్ రావు, నరెందుల శ్రీనివాస్, ఎడమల వెంకట్ రెడ్డి, బొందుకూరి శ్రీనివాస్, చిలుక రాజన్న, కస్తూరి శంకర్, జనయ్య తదితరులు పాల్గొని స్వామి వివేకానందకు శ్రద్ధాంజలి ఘటించారు.

ధర్మపురి వార్త



శాస్త్రీయ సాగుపై మామిడి రైతులకు అవగాహన

గొల్లపల్లి, ప్రభాతవార్త:



జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో మామిడి రైతులకు శాస్త్రీయ సాగు పద్ధతులపై సోమవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ అధికారి లత తెలిపారు. గొల్లపల్లి మండలంలోని ఇబ్రహీంనగర్ రైతు వేదిక ఆవరణలో సోమవారం నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. భగవాన్ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా మామిడి తోటల్లో కొమ్మల కత్తిరింపు, నీటి యాజమాన్యం, ఎరువుల సమర్థ వినియోగం, చీడపీడల నివారణ, మామిడి చెట్లకు వాడవలసిన ఎరువుల మోతాదులు, పిచికారీ చేయాల్సిన నూతన తరహా మందులు, శాస్త్రీయ సాగు నిర్వహణ తదితర అంశాలపై రైతులకు సమగ్రంగా వివరించనున్నారు. ధర్మపురి నియోజకవర్గంలోని మామిడి రైతులందరూ ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరై మామిడి తోటల్లో అధిక దిగుబడులు సాధించేందుకు అవసరమైన శాస్త్రీయ మెలకువలను తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ అధికారి లత విజ్ఞప్తి చేశారు.

దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి

గొల్లపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకుని గొల్లపల్లి మండల కేంద్రంలో మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రైతాంగ హక్కుల కోసం దొడ్డి కొమురయ్య చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, ఆయన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మారంపెల్లి బాబు, మాజీ ఉప సర్పంచ్ మారం రాజశేఖర్, మాజీ సర్పంచ్ కల్వ రాజయ్య, అవుల వెంకటేష్ యాదవ్, గణేష్, శ్రీనివాస్, రాము, రత్నం, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొని దొడ్డి కొమురయ్యకు ఘనంగా నివాళులర్పించారు.

సామాజిక సమరసత వేదిక పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని వర్ధంతి

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త

సామాజిక సమరసత వేదిక జగిత్యాల్ పట్టణ శాఖ ఆధ్వ ర్యంలో స్వామి వివేకానందుని వర్ధంతి కార్యక్రమాన్ని టవర్ సర్కిల్ సమీపంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి శనివారం ఘనంగా శ్రద్ధాంజలి ఘటిం చారు. ఈ కార్యక్రమంలో పట్టణ జిల్లా అధ్యక్షులు బొందుకూరు శ్రీనివాస్, సింహరాశి సూర్యనారాయణలు మాట్లాడుతూ స్వామి వివేకానందని బోధనలు ఆచర ణీయమైనదని యువత వాటినీ ఆదర్శంగా తీసుకుని జాతి సమైక్యతకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కరీంనగర్ విభాగ్ సంయోజక్ చిట్ల గంగాధర్, ఇల్లెందుల పురుషోత్తం, చిట్ల రాజ మనోహర్ రెడ్డి, మండ లోజు ఉదయ భాస్కర్, సుద ర్శన్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి జిల్లాను విద్యా వైద్య రంగాల్లో రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా నిలిపాం

అట్టడుగు వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత

ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు

నియోజకవర్గ పరిధిలో రూ 2.62 కోట్ల సీఎంఆర్ఎఫ్, రూ 1.01 కోట్ల కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



పెద్దపల్లి, ప్రభాతవార్త:

విద్యా, వైద్య, వ్యవసాయ రంగాల్లో పెద్దపల్లి జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆరఆర్ గార్డెన్స్ లో పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 578 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ 2,62,64,750 విలువ గల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం పెద్దపల్లి మండలం మరియు పట్టణానికి చెందిన 101 మంది కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు రూ 1,01,36,745 విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చేరిన వారికి భరోసా కల్పిస్తూ ఎలటి ద్వారా 348 మందికి రూ 9,88,38,750 అందజేసి బాసటగా నిలిచామన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిరంతరాయంగా కొనసాగిస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడపడుచులకు అండగా నిలుస్తున్నామని, ఇది మహిళల సాధికారతకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు సన్న వడ్లకు బోనసు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాల్తో ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అవుతోందని, ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. గత రెండున్నర సంవత్సరాలుగా విద్యా, వైద్య రంగాల్లో అనేక సంస్కరణలు తెచ్చి రాష్ట్రస్థాయి గుర్తింపులు సాధించామన్నారు.

రైతు సంక్షేమమే లక్ష్యంగా వానాకాలం సీజన్ పెట్టుబడి సాయంగా తొలి విడతలో 44.28 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ 2,482.02 కోట్లు జమ చేశామని, దశలవారీగా 9 రోజుల్లో రూ 9వేల కోట్ల రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేస్తుందని వివరించారు. తాను స్వయంగా ఆయిల్ ఫామ్ తోటలను పెట్టి రైతులకు పంటల మార్పిడిపై ఆదర్శంగా నిలిచానని, రైతులు కూడా వరితో పాటు ప్రత్యామ్నాయ పంటల వైపు అడుగులు వేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. ఈ సీజన్‌లో 2.41 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 27 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కనీస మద్దతు ధరతో కొనుగోలు చేశామని, రైతులు ధాన్యం అమ్మిన 24 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేకుండా ఇప్పటికే 25 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలను సిద్ధంగా ఉంచామని, అవసరమైతే మరిన్ని నిల్వలు తెప్పిస్తామన్నారు. అయితే ఎక్కువ యూరియా వాడకం వల్ల భూమి సారవంతం తగ్గి దిగుబడులు పడిపోయే ప్రమాదం ఉందని రైతులను హెచ్చరించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మాటలకే పరిమితమైందని, వడ్లు, మక్కల కొనుగోలులో రాష్ట్రానికి ఎలాంటి చేయూత ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి ప్రభుత్వం ప్రకటించిన బోనసు పొందాలంటే రైతులు బిపిటి, హెచఎంటి సోనా, జై శ్రీరామ్, తెలంగాణ సోనా, వరంగల్ 44, 1638, 7715 అనే 7 రకాల సన్న వరి రకాలనే సాగు చేయాలని, వీటికి సంబంధించిన విత్తనాలను సిద్ధంగా ఉంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య, మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయం

రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త





దేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలం, జైన గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలని సూచించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్, గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామగుండంలో విద్యావిప్లవం

రామగుండంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు గ్రీన్ సిగ్నల్

26 ఎకరాల్లో అత్యాధునిక విద్యా సముదాయం నిర్మాణం

18 నెలల్లో పనులు పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

అధికారులకు కీలక ఆదేశాలు

ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులు స్థానిక అభివృద్ధికే వినియోగించాలని సూచన

గోదావరిఖని, ప్రభాత వార్త:

రామగుండం నియోజకవర్గంలో విద్యా రంగానికి కొత్త దిశను చూపే భారీ ప్రాజెక్టుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రూ.200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. గురుకుల పాఠశాల సమీపంలో 26 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమయ్యే ఈ విద్యా సముదాయం, ఉత్తమ విద్యతో పాటు ఆధునిక వసతి, సాంకేతిక సౌకర్యాలను ఒకే వేదికపై అందించేలా రూపుదిద్దుకోనుంది. ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రూపొందిన ఈ ప్రాజెక్టు, రామగుండం ప్రాంత విద్యార్థులకు ఒక కీలక అవకాశంగా మారనుంది. ప్రాజెక్టు పురోగతిని స్వయంగా పర్యవేక్షిస్తున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శనివారం అధికారులతో కలిసి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. అంతకుముందు రాష్ట్ర ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశమై నిర్మాణ ప్రణాళికలను వివరించారు. అనంతరం స్థల పరిశీలన సందర్భంగా నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. మొత్తం 18 నెలల్లో పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. నిర్మాణ నాణ్యతలో రాజీ పడకుండా, నిర్దేశిత గడువులోపు ప్రాజెక్టును పూర్తి చేయాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రత్యేకత ఆధునిక మోలిక సదుపాయాల్లోనే కనిపించనుంది. విశాలమైన తరగతి గదులు, డిజిటల్ లెర్నింగ్‌కు అనుకూలమైన స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, అత్యాధునిక సైన్స్ ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్రీడా మైదానాలు, బాలురు-బాలికలకు వేర్వేరు సీనియర్, జూనియర్ హాస్టళ్లు, సిబ్బంది నివాస గృహాలు, తల్లిదండ్రుల కోసం ప్రత్యేక వెయిటింగ్ హాల్స్ వంటి అన్ని సదుపాయాలతో ఈ విద్యా సముదాయం రూపుదిద్దుకోనుంది. విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, క్రీడలు, సాంకేతిక నైపుణ్యాల్లోనూ ముందుండేలా ప్రణాళికలు రూపొందించినట్లు అధికారులు తెలిపారు. విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న కీలక నిర్ణయాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఒక ప్రధాన కార్యక్రమంగా మారుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతిభావంతులైన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యా వాతావరణాన్ని కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశంగా భావిస్తున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య విద్యా అవకాశాల్లో ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు ఇటువంటి రెసిడెన్షియల్ క్యాంపస్‌లు ఉపయోగపడతాయని విద్యా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. స్థల పరిశీలన సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మరో కీలక అంశాన్ని ప్రస్తావించారు. రామగుండంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎన్టీపీసీ సంస్థ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులను స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా విద్య, మోలిక వసతులు, యువత అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంగా గుర్తింపు పొందినప్పటికీ, అత్యున్నత ప్రమాణాలతో కూడిన ప్రభుత్వ విద్యాసంస్థల అవసరం చాలా కాలంగా వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో రూ.200 కోట్లతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఆ లోటును భర్తీ చేయనుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. నిర్ణీత గడువులో నిర్మాణం పూర్తయితే వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య, సురక్షిత వసతి, ఆధునిక శిక్షణ ఒకేచోట అందుబాటులోకి రావడంతో పాటు, రామగుండం రాష్ట్ర విద్యా పటంలో మరింత ప్రాధాన్యం సంతరించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.





సమిష్టి కృషితోనే గణనీయమైన మార్పు రావాలి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర, జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి జిల్లాకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటి సాధన దిశగా కార్యాచరణ చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపాలనీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లకు సూచించారు. వ్యవసాయం, తాగునీరు, ఆరోగ్యం, సాగునీరు, విద్య, వాతావరణ పరిస్థితులపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐ.డీ.ఓ.సీ) నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ హరిణి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, చిన్న జిల్లాలు ఉండడం వల్ల పరిపాలన మరింత సమర్థవంతంగా సాగుతుందని, చిన్న సమస్యలు కూడా అధికారుల దృష్టికి వస్తాయని తెలిపారు. చిన్న జిల్లాల్లో ఐ.ఏ.ఎస్. అధికారులు అద్భుత ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి శాఖకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. ప్రతి జిల్లా రాష్ట్ర, జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా తనదైన అజెండాతో ముందుకు సాగాలని అన్నారు. సమిష్టి కృషితో వచ్చే ఆరు నెలల్లో రాష్ట్రంలో గణనీయమైన మార్పు తీసుకురావచ్చని తెలిపారు. జిల్లాల్లో ఎదురయ్యే ఏ సమస్యనైనా ఎప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. వర్షపాతం పరిస్థితులను సమీక్షిస్తూ కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఇప్పటివరకు సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. రాష్ట్రంలో రెండు జిల్లాల్లో అధిక వర్షపాతం, 19 జిల్లాల్లో సాధారణ వర్షపాతం, 11 జిల్లాల్లో లోటు వర్షపాతం, ఒక జిల్లాలో అత్యల్ప వర్షపాతం నమోదైందన్నారు.



నిరుపేదల సొంతింటి కలలను నిజం చేస్తాం: సత్యం

గంగాధర, ప్రభాత వార్త :

చొప్పదండి నియోజకవర్గం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం నారాయణపూర్ లో ఇందిరమ్మ లబ్ధిదారురాలు చింతల తాడేపు లక్ష్మీనర్సమ్మ గృహప్రవేశం కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరైనారు. ఒంటరి మహిళనైన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకున్న ఎమ్మెల్యే సత్యం కు నర్సమ్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గం లో ఇప్పటివరకు అర్హులైన లబ్ధిదారులకు 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు,మరియు మరో 2000 ఇండ్లు మంజూరు కు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మందికి ఇందిరమ్మ ఇండ్లను అందజేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.



చొప్పదండి నియోజకవర్గం లో నిరుపేదల సొంటింటి కలను నిజం చేస్తామని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో నిరుపేదల కోసం ఒక్కటంటే ఒక్కటి కూడా కట్టించలేదని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో నాటి కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్లు రాని నిరుపేదలు ఆందోళన చెందవద్దని, రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంత్రి మహేందర్,సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల్ రావు,సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు ముద్దం నగేష్,సర్పంచ్ లు ధీకొండ బాబాలక్ష్మి మధు,చిందం ఆంజనేయులు,బీర్ల ఆనంద్,బాసవేని శ్రీనివాస్,రేండ్ల శ్రీనివాస్,వేముల భాస్కర్,పడాల రాజన్న, గునుకొండ బాబు,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బైరిశెట్టి సంపత్,కాంగ్రెస్ నాయకులు గుజ్జుల బాపురెడ్డి,కంకణాల రాజగోపాల్ రెడ్డి, సాగి అజయ్ రావు, అట్ల శేఖర్ రెడ్డి,రేండ్ల రాజిరెడ్డి, గంగినేని నవీన్,గడ్డం జానీ దాతు అంజి,గడ్డం అంజయ్య, కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తహసీల్దార్ కు వినతి



మేడిపల్లి, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు మండల శాఖ ఆధ్వర్యంలో తహసిల్దార్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మల్హల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం మెనిఫెస్టోలో పెట్టిన పి ఆర్ సి. ని వెంటనే అమలు చెయ్యాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొల్లూరి రాజేందర్, నరేంద్ర, మండల భాద్యులు కె. మునిందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

"జ్ఞాన తరంగం"తో పాలిటెక్నిక్ విద్యలో కొత్త ఒరవడి

- ప్రతీ శనివారం ప్రత్యేక విజ్ఞాన వేదిక

- విద్యార్థుల సమగ్ర వికాసానికి ఎస్‌బీటెట్ వినూత్నకార్యక్రమం

- కళాశాల ప్రిన్సిపాల్ గంగారెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 4 ప్రభాతవార్త :

పాలిటెక్నిక్ విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, ఆవిష్కరణ సామర్థ్యం, నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు రాష్ట్ర సాంకేతిక విద్యాశిక్షణ మండలి (ఎస్‌బీటెట్) ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "జ్ఞాన తరంగం" కార్యక్రమం ప్రతి శనివారం పాలిటెక్నిక్ కళాశాలల్లో నిర్వహించనున్నట్లు, ఈ మేరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 3గంటల నుంచి 4గంటల వరకు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు స్టేషన్‌ఘన్‌పూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ గంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ గంగారెడ్డి మాట్లాడుతూప్రస్తుతం సాంకేతిక విద్యలో పుస్తకాలపరిజ్ఞానంతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్, సమస్యలను పరిష్కరించే నైపుణ్యం, కమ్యూనికేషన్ సామర్థం, జట్టు భావన, నాయకత్వ లక్షణాలుకూడా అత్యంత అవసరమవుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడమే "జ్ఞాన తరంగం" ప్రధాన ఉద్దేశమని ఆయన వివరించారు.

– ప్రతీవారం వినూత్న కార్యక్రమాలు..:

ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతీ శనివారం టెక్నికల్ టాక్స్, నాలెడ్జ్ షేరింగ్ సెషన్లు, విద్యార్థుల ప్రాజెక్ట్ ప్రదర్శనలు, క్విజ్ పోటీలు, డిబేట్‌లు, గ్రూప్ డిస్కషన్‌లు, పోస్టర్ ప్రెజెంటేషన్స్, కోడింగ్ ఛాలెంజ్‌లు, ఇన్నోవేషన్ ప్రదర్శనలు, మోటివేషనల్ టాక్స్, అలుమ్ని సక్సెస్ స్టోరీలు, పరిశ్రమల నిపుణుల గెస్ట్‌లెక్చర్లు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. వీటి ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరగడంతోపాటు కొత్త ఆలోచనలను ఆచరణలోపెట్టే అవకాశం లభిస్తుందని తెలిపారు.

–విద్యార్థుల ప్రతిభకు వేదిక..:

"జ్ఞాన తరంగం" కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, ప్రతీవిద్యార్థి తన ప్రతిభను ప్రదర్శించుకునే వేదికగా మారనుందని ప్రిన్సి పాల్ గంగారెడ్డి పేర్కొన్నారు. క్లాస్‌రూమ్‌లో నేర్చుకున్న అంశాలను ప్రాజెక్టుల రూపంలో ప్రదర్శించడం, వేదికపై ప్రసంగించడం, సాంకేతిక అంశాలపై చర్చించడం ద్వారా విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం మరింత మెరుగుపడుతుందని తెలిపారు.

– ప్రత్యేక కమిటీ ఏర్పాటు..:

కార్యక్రమాల సమర్థవంతమైన నిర్వహణకోసం కళాశాల అధ్యాపకులు, విభాగాధిపతులు, విద్యార్థి ప్రతినిధులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రతి వారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి విద్యార్థులందరికీ పాల్గొనే అవకాశం కల్పిస్తామని తెలిపారు.

– ఉద్యోగ అవకాశాలకు ఉపయోగపడే నైపుణ్యాలు..:

ప్రస్తుత పోటీప్రపంచంలో ఉద్యోగం పొందాలంటే సాంకేతిక పరిజ్ఞానంతోపాటు కమ్యూనికేషన్, టీమ్‌వర్క్, సమస్యల పరిష్కార నైపుణ్యాలు కూడా ఎంతోకీలకమని పేర్కొన్నారు. "జ్ఞాన తరంగం" ద్వారా ఈ నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందించి, పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు.

– అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..:

విద్యార్థులందరూ ప్రతీ శనివారం జరిగే "జ్ఞాన తరంగం" కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని తమ ప్రతిభను వెలికితీయాలని ప్రిన్సి పాల్ గంగారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.



ఓటరు గణన ఫారాలు వెంటనే నింపి బిఎల్ఓ లకు అందించండి

భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండలంలోని ప్రజలందరూ బూత్ లెవల్ ఆఫీసర్లు అందజేసిన ఓటరు గణన్ ఫారాలను సక్రమంగా పూర్తి చేసి వీలైనంత త్వరగా తిరిగి సంబంధిత బీఎల్ఓ లకు అందజేయాలని మండల రెవెన్యూ అధికారి కె. వరంధన్ కోరారు. మండలంలో ఇప్పటికే 96 శాతం గణన ఫారాలను ఇంటింటికీ పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఇంటి వద్ద ఎవరూ లేకపోవడం వల్ల ఫారం అందని వారు లేదా ఇంకా ఫారం తీసుకోని వారు తమ పరిధిలోని బిఎల్ఓ ను సంప్రదించి వెంటనే ఫారం పొందాలని సూచించారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదయ్యేలా ఈ గణన ప్రక్రియ నిర్వహిస్తున్నందున ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా పూర్తి వివరాలతో ఫారాలను నింపాలని పేర్కొన్నారు. ఫారంలో తప్పులు లేకుండా పూర్తి వివరాలు నమోదు చేయడం వల్ల భవిష్యత్తులో ఓటరు జాబితాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు.18 సంవత్సరాలు నిండినప్పటికీ ఓటు హక్కు నమోదు చేసుకోని యువతీ యువకులు బిఎల్ఓలను సంప్రదించి తమ అర్హతను పరిశీలించుకుని కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఫారాలు నింపడంలో ఏవైనా సందేహాలు లేదా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత బిఎల్ఓల సహాయం తీసుకోవాలని, అవసరమైన వివరాలను వారు అందించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని, చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా వెంటనే ఫారాలను సమర్పించాలని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా సహకరించాలన్నారు.



బీజేపీ నాయకుని కుటుంబానికి కేంద్ర మంత్రి బండి పరామర్శ

మ్యల్యాల/ ప్రభాతవార్త



మల్యాల లోని మాజీ మండల బిజెపి అధ్యక్షుడు నేరెళ్ల శ్రవణ్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను శనివారం రాత్రి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పరామర్శించారు, కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు మల్లేశం తో పాటు నాయకులు పాల్గొన్నారు,

దొడ్డి కొమరయ్య అమరత్వం వెలకట్టలేనిది

రాజాపేట, జులై 4 ప్రభాతవార్త

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి దొడ్డి కొమరయ్య 80వ, వర్ధంతిని పురస్కరించుకుని శనివారం రాజపేట మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం కూడలిలో కురుమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ , కురుమ సంఘం మండల కమిటీ అధ్యక్షుడు వస్పరి సుధాకర్ లు మాట్లాడుతూ భూమి, బుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య చూపిన తెగువ అజరామమైందన్నారు. ఆ మహనీయుని పోరాట క్రమాన్ని తెలంగాణ పౌర సమాజం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమరయ్య నిలువెత్తు విగ్రహాన్ని హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని , జనగామ జిల్లాకు దొడ్డి కొమరయ్య పేరును నామకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని ప్రతిభగల పేద విద్యార్థులకు దొడ్డి కొమరయ్య పేరున మెరిట్ స్కాలర్ షిప్ లు ఇచ్చేలా ప్రభుత్వం 3చొరవ తీసుకోవాలన్నారు. ఈనెల మూడో వారంలో రాజపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేయబోయే దొడ్డి కుమరయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మండలంలోని అన్ని రాజకీయ పక్షాల నాయకులు, కుల సంఘాల నాయకులు, పౌర, ప్రజాస్వామిక వాదులు, మహిళలు, మేధావులు, యువజన,కార్మిక కర్షక, కళాకారులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నేతలు వస్పరి సుధాకర్ ,గవ్వల సిద్ధేశ్వర్, కోరే మల్లేశం, కాకల్ల భరత్, మాయకోటి రాజు, జూకంటి సత్యం, కోరే కృష్ణ, గౌర బాలరాజు, అఖిలపక్ష నేతలు బొడ్డుపల్లి చంద్రశేఖర్, ఎర్రగోకుల జస్వంత్, బెడిద నర్సింలు, గణేష్ నాయక్, పాల్గొన్నారు.

ఆడపిల్లలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి.

కరీంనగర్ జూనియర్ సివిల్ జడ్జి ప్రీతీ..

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

ఆడపిల్లలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కరీంనగర్ జూనియర్ సివిల్ జడ్జి ప్రీతి, బానోతు రాజేష్ నాయక్ సూచించారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో న్యాయ



సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆడపిల్లలపై జరుగుతున్న అది త్యాలపై తల్లిదండ్రులకు చెప్పాలని, పిల్లలు తల్లిదండ్రులకు చెప్పడానికి ఎందుకు భయపడుతున్నారని అన్నారు. పిల్లలతో ప్రేమతో ఉంటే అన్ని విషయాలు తెలుపుతారని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే 1098కి కాల్ చేసి చెప్పాలని సూచించారు. చెడు వ్యసనాలకు బానిసై భవిష్యత్తును పాడు చేసుకోవద్దని, బంగారు భవిష్యత్తుకు తెచ్చి పెట్టుకోవాలని ఆకాంక్షి ంచాలి. గ్రామాల్లో బాల్యవివాహాలు అయితే స్థానిక అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్,న్యాయవాది మహేష్, ప్రిన్సిపల్ సరిత తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు.

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్, ప్రభాతవార్త :

అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రేషన్ షాపుల ద్వారా సరుకులు అందిస్తూ, ప్రజలకు మరింత సేవలను అందిస్తున్నామని టి పి సి సి ఎస్ సి సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



అన్నారు. శనివారం మానకొండూరు మండల పరిధిలోని అన్నారం, పచ్చునూర్, మానకొండూర్ గ్రామాలలో నూతనంగా మంజూరైన రేషన్ షాపులను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు నిర్ణీత సమయంలో ప్రభుత్వం అందజేస్తున్న నాణ్యమైన బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు అందేలా అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పచ్చునూర్ లో ఎడ్ల మోనిక దయాకర్ రెడ్డి , అన్నారంలో బండెల శ్రీవని, మానకొండూరులో కొండ్ర ప్రకాష్, తాళ్లపల్లి వీణ ను నూతన రేషన్ షాప్ డీలర్లుగా నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, అన్నారం సర్పంచ్ బొట్ల స్వరూప కిషన్, మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రవీంద్ర చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, జిల్లా నాయకుడు రొంటాల లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ ముడగాని అనిల్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బాలగోని మల్లయ్య, నాయకులు సదానందం,

ఘనంగా సర్పంచ్ కేశవ్ జన్మదిన వేడుకలు..

పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి.ఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండలంలోని పచ్చునూర్ గ్రామ సర్పంచ్ పార్నంది కేశవ్ జన్మదిన వేడుకలను శనివారం గ్రామస్తులు, యువకుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామ బస్టాండ్ చౌరస్తా ఆవరణలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా జివిఆర్ మాట్లాడుతూ సర్పంచ్ కేశవ్ గ్రామ ప్రజలకు మరింత సేవలు అందించి వారి ఆశీస్సులతో ఉన్నత పదవులు పొందాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సి.ఆర్.పి వెంకన్న అండ ..

ఉచితంగా విద్యా సామాగ్రి పంపిణీ!

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం మంగేల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కు సీఆర్పీ వెంకన్న అండగా నిలిచారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు మరియు విద్యార్థులను ప్రోత్సహించేందుకు అధికారులు, ఉపాధ్యాయులు అందిస్తున్న సహకారం అభినందనీయమని మండల పరిధిలోని మంగేల ఎంపీయూపీఎస్ పాఠశాల ఉపాధ్యాయ బృందం కొనియాడింది.ఈ విద్యా సంవత్సరంలో ప్రైవేట్ పాఠశాలలను వీడి, మంగేల ప్రభుత్వ పాఠశాలలో చేరిన విద్యార్థులకు క్లస్టర్ రీసోర్స్ పర్సన్ సి.ఆర్ .పి వెంకన్న తన వంతు సామాజిక బాధ్యతగా అండగా నిలిచారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు నోట్ బుక్స్, చూచిరాత (కాపీ రైటింగ్) బుక్కులు, పెన్నులు, మరియు పెన్సిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం. డి ముజాకీర్ పాషా మరియు ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన పేద, మధ్యతరగతి విద్యార్థులకు సి.ఆర్.పి వెంకన్న గారు తన సొంత ఖర్చులతో విద్యా సామాగ్రిని అందించి ప్రోత్సహించడం ఎంతో సంతోషకరమన్నారు. ఆయన ఉదారతకు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కి ఉపాధ్యాయుల వినతిపత్రం

జూలపల్లి,ప్రభాతవార్త:

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్)రాష్ట్ర పిలుపుమేరకు శనివారం జూలపల్లి మండల తహసీల్దార్ కి పెండింగ్ లో ఉన్న ఆరు డి ఏ లు వెంటనే ఇవ్వాలని,పీఆర్సి రిపోర్టు తెప్పించుకొని నూతన పీఆర్సి ఇవ్వాలని,ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలపై వినతి పత్రము అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెవేని జగన్ తో పాటు,మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి మూల శ్రీనివాస్,తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యులు లోక శ్రీనివాస్ రెడ్డి,మామిడి బుచ్చిబాబు,వెంకటరమణ, శంభోజి.రాజేష్,పిట్టల లచ్చయ్య,రాయమల్లు,భైరి సత్యనారాయణ, వీరమల్లు, అశోక్ రాజు, శ్రీకాంత్ రెడ్డి,శంకర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

అభ్యాస ఫలితాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

అభ్యాస ఫలితాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. శనివారం పెద్దపల్లి జిల్లాలో నిర్వహించిన ప్రాథమిక ఉపాధ్యాయుల డీ ఆర్ పీ బృందం సమీక్ష సమావేశంలో, గత సంవత్సరం మాదిరిగానే ఈ విద్యా సంవత్సరంలో కూడా ప్రాథమిక స్థాయి విద్యార్థుల తరగతి వారీ అభ్యాస సామర్థ్యాలను పెంపొందించేందుకు రూపొందించిన వార్షిక విద్యా ప్రణాళిక అమలుపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రతి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో విద్యార్థుల నమోదు అధికంగా ఉన్న 5 ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసి, వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో సర్పంచ్ కేశవ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శేఖర్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ ముడగాని అనిల్ గౌడ్, నాయకులు శతరాజు యాదగిరి, గోపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, గ్రామ పాలకవర్గం, యువకులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



అడ్లూరిని ఓర్వలేకనే ఆరోపణలు..

మంత్రుల సవాల్‌కు తోకముడిచిన బీఆర్ఎస్ నేతలు

నిరాధార ఆరోపణలు చేయవద్దు

మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



ఎస్సీ గురుకులాల టెండర్లలో అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్య ప్రచారమేనని, సామాన్యుడిగా ఉన్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రి కావడాన్ని జీర్ణించుకోలేకే ఈ విష ప్రచారానికి పాల్పడుతున్నారని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ ఆరోపించారు.శనివారం జగిత్యాల ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణతో కలిసి ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్సీ గురుకులాల టెండర్ల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరిగిందని సంబంధిత మంత్రులు ఆధారాలతో సహా మీడియా ముందు వివరించారని తెలిపారు. అయినప్పటికీ బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేలా నిరాధార ఆరోపణలు చేస్తూ విష ప్రచారాన్ని కొనసాగిస్తున్నారని విమర్శించారు.బీఆర్ఎస్ నాయకులకు నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ఈ అంశంపై బహిరంగ చర్చకు సిద్ధం కావాలని, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విసిరిన సవాల్‌ను స్వీకరించాలని వారు డిమాండ్ చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో దళితులకు తీవ్ర అన్యాయం జరిగిందని, అందుకే దళిత సమాజం ఆ పార్టీకి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సంఘం బలోపేతంలో భాగంగా వివిధ నియోజకవర్గాలకు ఇన్‌చార్జ్‌లను నియమించినట్లు ప్రకటించారు. జగిత్యాల నియోజకవర్గానికి మంతెన స్వామి, శ్రీనివాస్, ధర్మపురి నియోజకవర్గానికి కోలగాని గంగాచారి, వడ్లూరి హనుమాండ్లు, కోరుట్ల నియోజకవర్గానికి అంజన్న, నర్సయ్యలను ఇన్‌చార్జ్‌లుగా నియమించినట్లు తెలిపారు.కొత్తగా నియమితులైన ఇన్‌చార్జ్‌లు తమ పరిధిలోని మండల కమిటీలను త్వరితగతిన పూర్తి చేసి సంఘంను గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని వారు కోరారు..ఈ సమావేశంలో , బేడ బుడగ జంగాల మహిళా అధ్యక్షురాలు మోతే సుజాత, ఎం.హెచ్.డీజే జగిత్యాల జిల్లా అధ్యక్షులు మంతెన స్వామి, మాల నాయకులు కోలగాని గంగాచారి, హనుమాండ్లు, కోలగాని రాజు, కలమడుగు భూమన్న, రామగిరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు అమలవుతున్న పథకాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ దయా అరుణ

రామగిరి ప్రభాతవార్త బాలికలకు అమలవుతున్న పథకాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ దయా అరుణ అన్నారు. రామగిరి మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం విద్యార్థులకు మహిళా సాధికారిక అనే అంశంపై జిల్లా కేంద్రంలో కోఆర్డినేటర్ గా పని చేయుచున్న డాక్టర్ దయా అరుణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ శైలజ అధ్యక్షత వహించగా డాక్టర్ అరుణ మాట్లాడుతూ మహిళలకు కుటుంబ పరంగా ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా విలువ గుర్తింపు గౌరవప్రదమైన స్థానంతో కూడిన సమానత్వం సాధించడంతోపాటు మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహించడానికి అమలవుతున్న మహిళా సంక్షేమ చట్టాలు పథకాలు వినియోగించుకోవడానికి అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా బాలికలకు అన్ని అంశాల పట్ల అవగాహన కలిగి ఉండి స్పందించే వైఖరిని మెరుగుపరచుకోవాలని సూచించారు అన్ని రకాల టోల్ ఫ్రీ నెంబర్ల పట్ల అవగాహన కలిగి ఉండాలని భేటీ బచావో బేటి పడావో పథకం యొక్క ముఖ్య ఉద్దేశం తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు ,మల్కరామ్ కిషన్ రావు , పద్మజ, శ్రీనివాస్, సంపత్ కుమార్, గీతారాణి, శ్రీదేవి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



దొంగ ఓట్లకు ఆస్కారం ఇవ్వకండి..

సర్ ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణకై నడుము బిగిద్దాం..

బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో శనివారం బిజెపి ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, బీజీపీ నాయకులతో పర్యటించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ నూతన ఓటరుగా ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని, పాత ఓట్లు ఇక పని చేయవని 2002 ఆధారంగా అధికారులు మ్యాపింగ్ చేశారని అట్టి ఓటర్ లిస్ట్ ఆధారంగానే మనకు ఇచ్చిన ఫారాలను నింపి ఫోటో అంటిస్తేనే కొత్త ఓటు వస్తుందని లేదంటే ఓటు రాదని ఆయన అన్నారు. ప్రజలు ఈ సమాచారాన్ని అందరు గ్రహించాలని అప్పుడే ప్రజాస్వామ్య పరిరక్షణకై మనందరం నడుము బిగించాలని బి.ఎల్.ఓ లు బి.ఎల్.ఎ.ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని వారు అన్నారు. కొంతమంది బి ఎల్ ఓ లు అధికార పార్టీ నాయకులను అనుసరిస్తూ దొంగ ఓట్ల (ఇక్కడ లేనివారి) కోసం ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వాటిని ముసాయిదా ఓటర్ లిస్టులో తొలిగిస్తామని అందుకోసం బిజెపి బిఎల్ఎ పకడిబందీగా పని చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపిఓబీసీ జిల్లా మోర్చా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, ధార్మిక సేల్ జిల్లా జాయింట్ కన్వీనర్ బచ్చు శివకుమార్ బి.ఎల్. ఎ ఎదలాపురం శ్రీనివాస్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో డిగ్రీ దూరవిద్యలో ప్రవేశాలు...

జమ్మికుంట/ హుజూరాబాద్ ప్రభాతవార్త :

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ !! పీజీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ



దూరవిద్యలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల అయిందని ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎస్ ఓ కుమార్, కోఆర్డినేటర్ డాక్టర్ కే రాజేంద్ర లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రవేశాలకు చివరి తేదీ 7.8.2026 లోగా దరఖాస్తు చేసుకోగలరని సూచించారు. ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న వారు ట్యూషన్ ఫీజు చెల్లించాలని తెలిపారు. విద్యార్థుల సమస్యల నివృత్తికై 7382929775 నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

రైతుల గోడుకు స్పందించి రోడ్డును సందర్శించిన ప్రణవ్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

వారం రోజుల క్రితం కోరపల్లి గ్రామ రైతులు గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ భూములకు వెళ్లడానికి సరైన రోడ్డు సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్నామని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజక వర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ ని కలిసి తమ గోడు విన్నవించుకోగా దానికి స్పందించిన ప్రణవ్ తానే స్వయంగా కోరపల్లి గ్రామ రైతుల శివారు రోడ్డు ను సందర్శించి తక్షణ చర్యల కొరకు సంబంధిత డీఈ, ఏఈ లతో మాట్లాడి మంజూరి చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, ఎక్కేటి సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమనేని పరశురామ్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు గిరవేన శ్రీనివాస్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు



కమలాపూర్ మండల చేనేత సంఘం ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ పూర్తి...

గోపాల్‌పూర్ ఏకగ్రీవం దిశగా కమలాపూర్, మర్రిపల్లిగూడెంలో పోటీ...

ఈ నెల 10న పోలింగ్

కమలాపూర్: ప్రభాతవార్త.

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని మూడు చేనేత సహకార సంఘాల ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ శనివారం తో, ముగిసింది. ఈ నెల 10వ తేదీన ఎన్నికలు జరగనుండగా, నామినేషన్ల ఉపసంహరణకు సోమవారం చివరి అవకాశం ఉంది. నేడు స్క్రూటినీ నిర్వహించనున్నారు. కమలాపూర్ మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘానికి చివరి రోజు 9 నామినేషన్లు దాఖలయ్యాయి. దీంతో ఇక్కడ మొత్తం నామినేషన్ల సంఖ్య



26కి చేరింది. సంఘంలోని వివిధ పదవుల కోసం పోటీ తీవ్రంగా ఉండే అవకాశం కనిపిస్తోంది. ఏకగ్రీవానికి కూడా కొందరు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు.మర్రిపల్లిగూడెం చేనేత సహకార సంఘానికి చివరి రోజు 4 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇప్పటివరకు ఇక్కడ మొత్తం 24 నామినేషన్లు నమోదయ్యాయి. ఇక్కడ కూడా పోటీ ఆసక్తికరంగా మారింది. కార్మికుల సమస్యలు, సంఘ అభివృద్ధిపై దృష్టి పెట్టే అభ్యర్థులకే మద్దతు ఇవ్వాలని నేతన్నలు చర్చించుకుంటున్నారు.ఇక గోపాల్‌పూర్ చేనేత సహకార సంఘంలో మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. చివరి రోజున ఇక్కడ 9 నామినేషన్లు దాఖలయ్యాయి. సంఘంలోని 9 డైరెక్టర్ స్థానాలకు సరిగ్గా 9 మందే నామినేషన్లు వేయడంతో ఈ సంఘం ఏకగ్రీవం కానున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా చూస్తే మండలంలోని చాలా వరకు చేనేత సంఘాల్లో ఏకగ్రీవ ఎన్నికల దిశగా పావులు కదులుతున్నాయి. సంఘ సమస్యలను పరిష్కరించి, కార్మికుల సంక్షేమం కోసం పాటువడే నాయకున్ని ఎన్నుకోవాలనే ఉద్దేశంతో నేతన్నలు సిద్ధమవుతున్నారు. ఈ నెల 10న పోలింగ్ జరగనుండగా, సోమవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత ఎక్కడ పోటీ ఉంటుంది, ఎక్కడ ఏకగ్రీవం అవుతుందనేది స్పష్టత రానుంది

ఆపదలో ఉన్న కార్యకర్తకు అండగా నిలిచిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డా. బల్మూరి వెంకట్

నిమ్స్‌లో చికిత్స పొందుతున్న కార్యకర్తకు సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.2 లక్షలు మంజూరు

కమలాపూర్: ప్రభాతవార్త.

పదవి ఉన్నా లేకున్నా కార్యకర్తలకు ఎప్పుడూ అండగా నిలిచే నాయకుడిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా. బల్మూరి వెంకట్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు.హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త తాటికంటి సరిత, భర్త రమేష్. ఆమె తీవ్రమైన గుండె జబ్బుతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న ఆ కుటుంబం సహాయం కోసం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ను ఆశ్రయించింది.విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఆలస్యం చేయకుండా ముఖ్యమంత్రి కార్యాలయంతో సంప్రదించారు. సీఎంఆర్ఎఫ్ నిధుల నుంచి చికిత్స కోసం వెంటనే రూ. 2,00,000 ఎల్.ఓ.సి మంజూరు చేయించారు. దీంతో ఆ కుటుంబానికి పెద్ద ఊరట లభించింది.ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా బల్మూరి వెంకట్‌కు పేరుంది. బడుగు, బలహీన వర్గాలకు ఏ చిన్న కష్టం వచ్చినా స్వయంగా ముందుండి ఆదుకుంటారు. రాజకీయాల్లో హుందాతనం, మానవత్వం రెండింటినీ సమపాళ్లలో చూపిస్తూ సామాన్యులకు చేరువయ్యే యువ నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు. ముఖ్యంగా పేదలకు మెరుగైన వైద్యం అందించే విషయంలో ఆయన చూపుతున్న చొరవకు పలువురు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.కష్టకాలంలో తమకు ఆర్థిక సహాయం అందించి ప్రాణం కాపాడిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌కు బాధిత కుటుంబ సభ్యులు, కొత్తపల్లి గ్రామస్తులు, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి నిస్వార్థ నాయకులను ఆదర్శంగా తీసుకుని పార్టీని బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా కార్యకర్తలు పేర్కొన్నారు.



ఇనుప స్తంభాలు, చెట్లతో ముప్పు...

నిద్రమత్తులో విద్యుత్ శాఖ వర్షాకాలంలో కరెంట్ షాక్

భయంతో గూడూరు ప్రజలు

కమలాపూర్: ప్రభాతవార్త.

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో పాత ఇనుప విద్యుత్ స్తంభాలు, ప్రధాన లైన్ల వెంబడి పెరిగిన చెట్లు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. కానీ విద్యుత్ శాఖ అధికారులు మాత్రం సమస్యను పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలోని భూలక్షి మ్మ వద్ద ఉన్న ఇనుప స్తంభానికి వీధిలైట్ల బ్రేకర్ అమర్చి ఉంది. వర్షం పడిన వెంటనే బ్రేకర్‌లోకి నీరు చేరి షార్ట్



సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉండటంతో ఎవరూ దానిని ఆన్ చేయడానికి ముందుకు రావడం లేదు. ఫలితంగా వర్షం వచ్చిన రోజు ఆ వీధులన్నీ చీకటిమయంగా మారుతున్నాయి.ఇనుప స్తంభాల నుంచి కరెంట్ లీక్ అయ్యే అవకాశం ఉందనే భయం ప్రజల్లో నెలకొంది. ఇదివరకు ఈ గ్రామంలోనే కరెంట్ షాక్‌తో పశువులు, కుక్కలు మృతి చెందిన సంఘటనలు జరిగాయి. వర్షాకాలంలో చిన్నారులు, వృద్ధులు ఈ స్తంభాల వద్ద నుంచి వెళ్లాలంటే ప్రాణభయంతో వెళ్తున్నామని గ్రామస్తులు వాపోతున్నారు.అంతేకాకుండా గ్రామంలోని ప్రధాన విద్యుత్ లైన్ల వెంబడి పెద్ద పెద్ద చెట్లు పెరిగి ఉన్నాయి. గాలులు, వర్షాలకు కొమ్మలు విరిగి లైన్లపై పడే ప్రమాదం ఉంది. దీనివల్ల కరెంట్ అంతరాయంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు భయపడుతున్నారు. ఈ విషయంపై పలుమార్లు విద్యుత్ శాఖ జేఎల్ఎం, లైన్‌మెన్‌లకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి గ్రామంలోని ప్రమాదకరమైన ఇనుప స్తంభాలను తొలగించి వాటి స్థానంలో సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని, అలాగే లైన్ల వెంబడి ఉన్న చెట్లను కూడా తొలగించాలని గూడూరు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

దాతృత్వానికి పదవులు అక్కర్లేదని.....

నిరూపిస్తున్న మాజీ సర్పంచ్.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము రెడ్డిపల్లి గ్రామానికి చెందిన తాళ్ళపల్లి చంద్రయ్య అనారోగ్యంతో శనివారం మృతిచెందాడు.కుటుంబ సభ్యుల ద్వారా సమాచారమందుకొన్న ఆ గ్రామ మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య హుటాహుటిన మృతి నీ ఇంటికి చేరుకొని,మృతిగల కారణాలను తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు తక్షణ అవసరాలకు రెండు వేల రూపా యలు ఆర్థిక సహాయం .అందించి,తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఆయన వెంట అంబాల మధునయ్య,బొంగోని ఎల్లయ్య,పోతుల సురేష్,అంబాల రాజేష్,రాజయ్య తో పాటు తదితరులు ఉన్నారు.



ఎన్యూమరేషన్ పారాలు పంపిణీ చేసిన..... కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము కిష్టం పేట గ్రామంలో బూత్ సంఖ్య 120 లో శనివారం కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వావినీల సత్యనారాయణ తన నేతలు, బూత్ స్థాయి అధికారులతో ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ ఫారాలను పంపిణీ చేసి,వాటిని నింపే పద్ధతి పై అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో బి ఎల్ ఓ విక్రమ్ రెడ్డి,బి ఎల్ ఎ అప్పాల శ్రీనివాస్ నేతలు మాదాసు చిన్న వెంకన్నతో తో పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

